ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 03 సంచిక -113 పేజీలు - 04 వెల - 04/- ఆదివారం 10 మే 2026

# ఉత్కంఠకు తెర

## నేడు తమిళనాడు కొత్త సిఎంగా విజయ్ ప్రమాణం

**. కాంగ్రెస్ (5), సీపీఐ (2), సీపీఎం (2), వీసీకే (2), ఐయూఎంఎల్ (2) పార్టీల మద్దతు -మొత్తం 120 మంది**

**విజయ్‌ను నియమిస్తూ గవర్నర్ ఉత్తర్వులు**

**మద్దతు లేఖలు సమర్పణ..గంటన్నరకు పైగా చర్చలు**

**గవరనర్ లేఖతో బయటకు వచ్చిన టివికె అధినేత**

**13లోగా మెజార్టీ నిరూపించుకోవాలని గవర్నర్ సూచన**



**చెన్నై,మే 9ఆంధ్ర ప్రగతి:**
తమిళనాడు రాజకీయాల్లో అనిశ్చితి వీడింది. సిఎంగా జోసెఫ్ విజయ్ నియమితులయ్యారు. దీంతో ఆయన నేడు ఉదయం పదిగంటలకు తమిళనాడు సిఎంగా ప్రమాణం చేయనున్నారు. నెహ్రూ స్టేడియంలో ఏర్పాట్లు పూర్తయ్యాయి. గత నాలుగు రోజుల ఉత్కంఠకు తెరదించుతూ శనివారం గవర్నర్ గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్ ప్రకటన చేశారు. అంతకుముందు విజయ్ తన అనుచరులతో కసలి గవర్నర్ను కలిసి చర్చించారు. తనకు మద్దతు ఇస్తున్న పార్టీల లేఖలను అందించారు. దీంతో సంతృప్తి చెందిన గవర్నర్ జోసెఫ్ విజయ్‌ను సిఎంగా నియమిస్తూ లేఖలను అందించారు. దాదాపు గంటా నలభై నిముషాలు వీరి భేటీ జరిగింది. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత కీలక మలుపులు తిరిగిన అత్యధిక స్థానాలు గెలిచిన విజయ్ నేతృత్వంలోని టీవీకేకు కాంగ్రెస్, వామపక్షాలు,



# బెంగాల్ సిఎంగా సువేందు అధికారి

**ఆయనతోపాటు ఐదుగురు మంత్రుల ప్రమాణం**

**ప్రమాణం చేయించి గవర్నర్ఆర్ఎన్ రవి**

**హాజరైన ప్రధాని మోడీ, కేంద్రమంత్రులు**

**చంద్రబాబు సహా పలు సిఎంలు హాజరు**



**కోల్‌కతా, మే 9ఆంధ్ర ప్రగతి:**
పశ్చిమ బెంగాల్‌లో మొట్టమొదటిసారి కమలదళ సర్కారు కొలువుదీరింది. రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా భాజపా నేత సువేందు అధికారి శనివారం ప్రమాణస్వీకారం చేశారు. కోల్‌కతాలోని బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్‌లో అట్టహాసంగా జరిగిన కార్యక్రమంలో సువేందు చేత బెంగాల్ గవర్నర్ ఆర్.ఎన్.రవి ప్రమాణం చేయించారు. పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ ప్రభుత్వం కొలువుదీరింది. రాష్ట్ర 9వ ముఖ్యమంత్రిగా సువేందు అధికారి ప్రమాణ స్వీకారం చేశారు. **మిగతా 2లో...**

## నేడు ప్రధాని మోడీ హైదరాబాద్ రాక

**నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు విధింపు**



**హైదరాబాద్,మే 9ఆంధ్ర ప్రగతి:**
భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆదివారం భాగ్యనగర పర్యటనకు రానున్నారు. సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో భారీ బహిరంగ సభలో మోదీ పాల్గొని ప్రసంగించ నున్నారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో అటు పోలీసులు, **మిగతా 2లో...**

# పట్టణీకరణతో భవిష్యత్ లో మరిన్ని సవాళ్లు

**పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి**

**మూసీ పునరుజ్జీవం రాష్ట్ర ప్రగతికి దిక్సూచి**

**అధిగమించే ప్రణాళికల అమలే లక్ష్యం**

**సిగల్ ఫ్రీ సిటీగా హైదరాబాద్**

**హైదరాబాద్ మే 9ఆంధ్ర ప్రగతి:**
ఆధునీకరణ, పట్టణీకరణతో భవిష్యత్‌లో మరిన్ని కొత్త సవాళ్లను ఎదుర్కోవాల్సి ఉంటుందని సీఎం ఏ రేవంత్‌రెడ్డి అన్నారు. పెరుగుతున్న పట్టణ జనాభాకు అనుగుణంగా మౌలిక వసతులను**మిగతా 2లో...**




## ఎపిలో పలువురు ఐఎఎస్‌ల బదిలీలు




**అమరావతి, మే 9ఆంధ్ర ప్రగతి:**
ఆంధ్రప్రదేశ్‌లో పలువురు ఐఏఎస్ అధికారులు బదిలీ అయ్యారు. ఐఏఎస్ అధికారుల బదిలీలు, అదనపు బాధ్యతలపై శనివారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్న శశి భూషణ్ కుమార్‌కు జలవనరుల శాఖ బాధ్యతలు అప్పగించింది. జలవనరుల శాఖ స్పెషల్ సీఎస్, ఫుల్ అడిషనల్ ఛార్జ్ బాధ్యతల నుంచి సీఎస్ సాయి ప్రసాద్‌కు **మిగతా 2లో...**

## భారత సైన్యంలో కీలక మార్పులు..

### సీడీఎస్, నేవీ చీఫ్‌ల నియామకం

**భారత నూతన చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్‌గా లెఫ్టినెంట్ జనరల్ ఎన్.ఎస్. రాజా సుబ్రమణి**

**జనరల్ అనిల్ చౌహాన్ స్థానంలో మే 30న బాధ్యతల స్వీకరణ**

**నౌకాదళ నూతన అధిపతిగా వైస్ అడ్మిరల్ కృష్ణ స్వామినాథన్ నియామకం**



# బండికి సన్‌స్ట్రోక్

**కేంద్ర మంత్రి కుమారుడిపై పోక్సో కేసు**

**పేట్‌బషీరాబాద్ పీఎస్‌లో బాధితురాలి తల్లి ఫిర్యాదు**

**మా కుమార్తెని లైంగిక వేధింపులకు గురిచేశాడు రెండుసార్లు ఆత్మహత్యాయత్నం ఆరు గంటల హైడ్రామా తర్వాత కేసు నమోదు..!**

**నాపై హనీట్రాప్ చేశారు : కరీంనగర్ స్టేషన్‌లో బండి సంజరు కొడుకు భగీరథ్ ఫిర్యాదుజీ రాష్ట్ర రాజకీయాల్లో పెను సంచలనం**



**కరీంనగర్ మే 9ఆంధ్ర ప్రగతి:**
బాలికపై లైంగికవేధింపుల ఆరోపణలతో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజరు కుమారుడిపై పేట్ బషీరాబాద్ పోలీసులు పోక్సో కేసు నమోదు చేయడం రాష్ట్ర రాజకీయాల్లో సంచలనంగా మారింది. బాధితురాలి తల్లి ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. వివరాల్లోకెళ్తే.. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సుచిత్ర ప్రాంతానికి చెందిన 17 ఏండ్ల బాలికను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజరు కుమారుడు బండి భగీరథ్ లైంగిక వేధింపులకు గురిచేసినట్టు బాధితురాలి తల్లి శుక్రవారం రాత్రి పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు ప్రకారం, బాధిత బాలికకు బండి భగీరథ్‌తో గత ఏడాది కాలంగా పరిచయం ఉన్నట్టు తెలుస్తోంది. మొయినాబాద్‌లోని ఓ ఫామ్‌హౌస్‌తో పాటు ఇతర ప్రాంతాల్లో కూడా బాలికపై అతను లైంగికదాడికి యత్నించాడని బాధితురాలి తల్లి ఆరోపించింది. **మిగతా 2లో...**

# అగ్ని పరీక్ష సక్సెస్

**అగ్ని క్షిపణి అడ్వాన్స్‌డ్ వేరియంట్‌ను పరీక్షించిన భారత్ !**



**న్యూఢిల్లీ :మే 9ఆంధ్ర ప్రగతి:**
ఆధునీకరించిన అగ్ని క్షిపణిని భారత్ శుక్రవారం విజయవంతంగా పరీక్షించింది. ఒరిస్సాలోని అబ్దుల్ కలామ్ ఐల్యాండ్ నుండి మల్టిపుల్ ఇండిపెండెంట్‌లీ టార్గెట్‌బుల్ (బహుళ స్వతంత్ర లక్ష్యాలు కలిగిన) రీ ఎంట్రీ వెహికల్ (ఎంఐఆర్‌వి) తో ఈ పరీక్షను చేపట్టారు. ఒకే క్షిపణి ద్వారా వేర్వేరు ప్రదేశాల్లో బహుళ వార్ హెడ్‌లను ప్రయోగించగలిగేందుకు ఈ ఎంఐఆర్‌వి అవకాశం కల్పిస్తుంది. ఈ క్షిపణి వ్యవస్థను**మిగతా 2లో...**

# నేడు సింగపూర్ కి మంత్రి లోకేష్ బృందం

**అమరావతి, మే 9ఆంధ్ర ప్రగతి:**
ఏపీ విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బృందం
సింగపూర్ లో నేటి నుంచి ఐదు రోజుల పాటు పర్యటించనుంది. మొత్తం 15మంది సభ్యుల బృందం ఆదివారం సింగపూర్ చేరుకోనుంది. అయితే మంత్రినారా లోకేష్ రెండు రోజుల పాటు సింగపూర్ లో పర్యటించి పలు కార్యక్రమాలలో పాల్గొంటారు. ఈ పర్యటనలో పలు అంశాలపై మంత్రి నారా లోకేష్ బృందంఅధ్యయనం **మిగతా 2లో...**



# బెంగాల్ సిఎంగా సువేందు అధికారి

**మొదటిపేజీ తరువాయి**

అగ్నిమిత్ర పాల్, దిలీప్ ఘోష్, అశోక్ కిర్తానియా, నిశిత్ ప్రామాణిక్, క్షుదిరామ్ టుడు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. కోల్‌కతాలోని బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్స్‌లో శనివారం జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్రమంత్రులు జేపీ నడ్డా, రాజ్‌నాథ్ సింగ్, రామ్మోహన్ నాయుడు, ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు, యోగి ఆదిత్యనాథ్, రేఖా గుప్తా, భాజపా జాతీయాధ్యక్షుడు నితిన్ నబిన్ తదితరులు హాజరయ్యారు. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ప్రభంజనం సృష్టించిన సంగతి తెలిసిందే. బీజేపీ 207 స్థానాల్లో ఘన విజయం సాధించింది. అధికార తృణమూల్ కాంగ్రెస్ పార్టీ 80 సీట్లకే పరిమితం అయింది. సువేందు అధికారి రెండు చోట్ల పోటీ చేశారు. నందిగ్రామ్, భవానీపూర్ నుంచి ఆయన బరిలో నిలిచారు. భవానీపూర్ పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రాతినిధ్యం వహించిన నియోజకవర్గం కావటం విశేషం. సువేందు భవానీపూర్‌లో మమతాపై 15 వేల ఓట్ల మెజార్టీతో గెలుపు సాధించారు. అవివాహితుడైన 55 ఏళ్ల సువేందు.. బెంగాల్ కు 9వ సీఎంగా ప్రమాణం చేశారు. ఈ పదవి చేపట్టిన తొలి భాజపా నేతగా అరుదైన చరిత్ర సృష్టించారు. 1970 డిసెంబరు 15న బెంగాల్ తూర్పు మేదినీపూర్ జిల్లాలో సువేందు జన్మించారు. 1998లో మమతా బెనర్జీ స్థాపించిన తృణమూల్ కాంగ్రెస్‌లో చేరారు. అప్పటినుంచి దీదీకి నమ్మినబంటులా మారారు. 2004లో తమలుక్ నుంచి ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. 2006లో తొలిసారి కాంథీ దక్షిణ్ నుంచి



ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆ తర్వాత రెండుసార్లు ఎంపీగా గెలిచి లోక్‌సభకు వెళ్లారు.గతంలో మమతా బెనర్జీ క్యాబినెట్‌లో మంత్రిగా పని చేశారు. మమత మేనల్లుడి కారణంగా ఆమెతో విభేదించి.. 2020లో టీఎంసీని వీడి కాషాయ తీర్థం పుచ్చుకున్నారు. అప్పటినుంచి రాష్ట్రంలో భాజపాను ముందుండి నడిపించారు. ఈ ఏడాది అసెంబ్లీ ఎన్నికల్లో కమలం పార్టీ విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించారు. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో నందిగ్రామ్‌లో, తాజా ఎన్నికల్లో భవానీపూర్‌లో మమతా బెనర్జీని రెండుసార్లు ఓడించి సంచలనం సృష్టించారు.



----------

# భారత సైన్యంలో కీలక మార్పులు..

## సీడీఎస్, నేవీ చీఫ్‌ల నియామకం

**భారత నూతన చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్‌గా లెఫ్టినెంట్ జనరల్ ఎన్.ఎస్. రాజా సుబ్రమణి**

**జనరల్ అనిల్ చౌహాన్ స్థానంలో మే 30న బాధ్యతల స్వీకరణ**

**నౌకాదళ నూతన అధిపతిగా వైస్ అడ్మిరల్ కృష్ణ స్వామినాథన్ నియామకం**

**వైస్ అడ్మిరల్ దినేశ్ కుమార్ త్రిపాఠి స్థానంలో మే 31న బాధ్యతలు**

**ఈ కీలక నియామకాలను అధికారికంగా ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం**

**మే 9ఆంధ్ర ప్రగతి:**

భారత రక్షణ దళాల్లో రెండు అత్యంత కీలకమైన నియామకాలు జరిగాయి. దేశ నూతన చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్)గా లెఫ్టినెంట్ జనరల్ ఎన్.ఎస్. రాజా సుబ్రమణిని కేంద్ర ప్రభుత్వం నియమించింది. అలాగే, నౌకాదళానికి నూతన అధిపతిగా వైస్ అడ్మిరల్ కృష్ణ స్వామినాథన్‌ను ఎంపిక చేసింది.ప్రస్తుత సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్ మే 30న పదవీ విరమణ చేయనుండగా, ఆయన స్థానంలో సుబ్రమణి బాధ్యతలు చేపడతారు. ఈయన సీడీఎస్‌గా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు భారత ప్రభుత్వ



సైనిక వ్యవహారాల విభాగం కార్యదర్శిగా కూడా వ్యవహరిస్తారు. ఇక, నేవీ చీఫ్ వైస్ అడ్మిరల్ దినేశ్ కుమార్ త్రిపాఠి మే 31న పదవీ విరమణ చేయనుండటంతో కృష్ణ స్వామినాథన్ ఆ పదవిని అలంకరించనున్నారు.

**లెఫ్టినెంట్ జనరల్ ఎన్.ఎస్. రాజా సుబ్రమణి నేపథ్యం**

నేషనల్ డిఫెన్స్ అకాడమీ (ఎన్‌డీఏ) పూర్వ విద్యార్థి అయిన సుబ్రమణి, 1985లో గర్వాల్ రైఫిల్స్‌లో సైన్యంలోకి ప్రవేశించారు. 35 ఏళ్లకు పైబడిన తన సుదీర్ఘ కెరీర్‌లో అనేక కీలక పదవులు చేపట్టారు. ఆర్మీ వైస్ చీఫ్‌గా, సెంట్రల్ కమాండ్ చీఫ్‌గా, మిలిటరీ ఇంటెలిజెన్స్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్‌గా పనిచేశారు. లండన్‌లోని కింగ్స్ కాలేజీ నుంచి మాస్టర్ ఆఫ్ ఆర్ట్స్ డిగ్రీ, మద్రాస్ యూనివర్సిటీ నుంచి డిఫెన్స్ స్టడీస్‌లో ఎంఫిల్ పూర్తిచేశారు. కజకిస్థాన్‌లోని భారత రాయబార కార్యాలయంలో డిఫెన్స్ అటాషెగా కూడా సేవలందించారు. సైన్యానికి చేసిన విశిష్ట సేవలకు గానూ పరమ విశిష్ట సేవా పతకం, అతి విశిష్ట సేవా పతకం, సేనా మెడల్, విశిష్ట సేవా పతకం వంటి పలు ప్రతిష్ఠాత్మక పురస్కారాలు అందుకున్నారు.

**వైస్ అడ్మిరల్ కృష్ణ స్వామినాథన్ నేపథ్యం**

నౌకాదళ నూతన అధిపతిగా నియమితులైన వైస్ అడ్మిరల్ కృష్ణ స్వామినాథన్ 1987లో నేవీలో చేరారు. ఈయన కూడా ఎన్డీఏ పూర్వ విద్యార్థే. తన కెరీర్‌లో ఐఎన్ఎస్ విక్రమాదిత్య అనే విమాన వాహక నౌకతో పాటు పలు క్షిపణి నౌకలకు కమాండర్‌గా వ్యవహరించారు. వెస్ట్రన్ ఫ్లీట్ కమాండర్‌గా, నేవీ వైస్ చీఫ్‌గా, సదరన్ నేవల్ కమాండ్‌లో చీఫ్ స్టాఫ్ ఆఫీసర్‌గా కీలక బాధ్యతలు నిర్వర్తించారు. నేవీలో శిక్షణ ప్రమాణాలను మెరుగుపరచడంలో, ఆపరేషనల్ సేఫ్టీని పర్యవేక్షించే ఇండియన్ నేవల్ సేఫ్టీ టీమ్‌ను ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషించారు. ఆయన సేవలకు గానూ అతి విశిష్ట సేవా పతకం, విశిష్ట సేవా పతకాలను అందుకున్నారు. ఈ రెండు ఉన్నత నియామకాలతో దేశ రక్షణ వ్యవస్థ మరింత పటిష్టం కానుందని నిపుణులు భావిస్తున్నారు.

# పట్టణీకరణతో భవిష్యత్ లో మరిన్ని సవాళ్లు

**మొదటిపేజీ తరువాయి**

అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. హైదరాబాద్ నగరాన్ని ట్రాఫిక్, సిగల్ ఫ్రీ నగరంగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. దానికోసం అండర్ పాస్, సర్ఫేస్, ఎలివేటెడ్ అనే మూడు స్థాయిల విధానాన్ని తీసుకురావాలని నిర్ణయించుకున్నామని స్పష్టం చేశారు. ట్రాఫిక్ నియంత్రణకు కేవలం రోడ్ల విస్తరణ మాత్రమే సరిపోదనీ, మల్టీ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్‌ను అభివృద్ధి చేయాలనీ, పార్కింగ్ ఇబ్బందులను అధిగమించేందుకు సిటీలో మల్టీ లెవెల్ పార్కింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని వివరించారు.

శనివారంనాడిక్కడి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశం జరిగింది. దీనికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఇతర సభ్యులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణారావుతో పాటు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు చెందిన వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ప్రధానంగా గృహ నిర్మాణం, పట్టణ వ్యవహారాలపై చర్చించారు. అంతకుముందు అధికారులు తాగునీటి సరఫరా, పట్టణాభివృద్ధి, మూసీ పునరుజ్జీవంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పార్లమెంటరీ స్టాండిగ్ కమిటీకి వివరించారు. ఆయా ప్రాజెక్టులను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కేంద్ర ప్రభుత్వం సహకరించేలా చొరవ చూపాలని కమిటీకి అధికారులు విజ్ఞప్తి చేశారు. మూసీ పునరుజ్జీవం ప్రాజెక్ట్‌పై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఆసక్తి కనబర్చింది.

ఇదో విప్లవాత్మక నిర్ణయమని కమిటీ చైర్‌పర్సన్ శ్రీనివాసులు రెడ్డి ప్రసంసించారు. ఒక నదిని పునరుజ్జీవం చేయడం దేశంలోనే మొదటిదని అభిప్రాయపడ్డారు. ఈ ప్రణాళికపై సీఎం రేవంత్‌రెడ్డిని అభినందించారు. అలాగే రాష్ట్రంలో మహిళాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలనూ కమిటీ సభ్యులు అభినం దించారు. ఈ సందర్భంగా సీఎం



మాట్లాడుతూ రాష్ట్రాన్ని క్యూర్, ప్యూర్, రేర్ భాగాలుగా విభజించి, దానికి అనుగుణంగా అభివృద్ధి ప్రణాళికలు రూపొందించుకున్నామని చెప్పారు. కార్యక్రమంలో కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వశాఖ పనితీరును అధ్యయనం చేసేందుకు ఏర్పాటైన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీలో సభ్యులుగా ఉన్న ఎంపీలు అలోక్‌శర్మ, కున్వర్ సింగ్ తన్వర్, లవ్లీ ఆనంద్, మహిమా కుమారి మేవార్, మాలా రాజ్యలక్ష్మిషా, గుమ్మ తనుజా రాణి, హిబి ఎడెన్, సంజయ్ దినాపాటిల్, రవీంద్రవైకర్, రాజ్యసభ సభ్యులు ఆళ్ల ఆయోధ్యరామిరెడ్డి తదితరులు పాల్గొ న్నారు. అంతకుముందు సీఎం స్టాండింగ్ కమిటీ చైర్ పర్సన్‌తో పాటు సభ్యులను ఘనంగా సత్కరించారు. వారికి తెలంగాణ రైజింగ్ -2047 విజన్ డాక్యుమెంట్‌ను అందజేశారు.

'క్యూర్'లో సర్వీస్ సెక్టార్

ఔటర్ రింగ్ రోడ్డు వరకు ఉన్న ఏరియాను 'క్యూర్'గా గుర్తించి, అక్కడ సర్వీస్ సెక్టార్‌ను అభివృద్ధి చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) బయట, రీజనల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) లోపల ఉన్న ప్రాంతాన్ని 'ప్యూర్'గా గుర్తించి మ్యాన్యుఫాక్చర్ సెక్టార్‌ను అభివృద్ధి చేస్తున్నామన్నారు. రీజనల్ రింగ్ రోడ్డు బయట ఉన్న ప్రాంతాన్ని 'రేర్'గా గుర్తించి అగ్రికల్చర్ సెక్టార్‌గా గుర్తించి, దానికి అనుగుణంగా ప్రణాళికలు రూపొందించుకొని అమలు చేస్తున్నామని వివరించారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం తెలంగాణ రైజింగ్-2047 మాస్టర్‌ప్లాన్‌ను ఆవిష్కరించామన్నారు.

మెట్రో రెండోదశను సిఫారసు చేయండి

హైదరాబాద్ మెట్రోరైల్ (హెచ్ఎమ్ఆర్) రెండోదశ ప్రాజెక్ట్‌ను పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సిఫార్సు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. హెచ్ఎమ్ఆర్ మొదటి దశ ప్రాజెక్ట్‌ను ఎల్ అండ్ టీ కంపెనీ నుంచి ప్రభుత్వం టేకోవర్ చేసుకున్న విషయాన్ని ప్రస్తావించారు. రాష్ట్రంలో అమృత్ సిటీలు, స్మార్ట్ సిటీలుగా ఎంపికైన పట్టణాలకు నిధుల విడుదలలో జాప్యం జరుగుతున్నదనీ, దాన్ని నివారించాలని కోరారు.

'మూసీ'తో సంస్కృతి అనుసంధానం

మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్ట్‌కు తెలం గాణ సంస్కృతిని అనుసంధానం చేస్తున్నామని ముఖ్యమంత్రి తెలి పారు. నగరంలో కాలుష్య నియంత్ర ణకు చర్యలు తీసుకుంటున్నామనీ, దానిలో భాగంగా హైదరాబాద్‌లో ఆర్టీసీలో ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశ పెడుతున్నామని చెప్పారు. 'క్యూర్' పరిధిలో ఆటోలకు ఉచి తంగా రెట్రో ఫిట్టింగ్ చేయించి ఎలక్ట్రిక్ వాహనా లుగా మార్చాలని ప్రభుత్వం నిర్ణ యించిందన్నారు. 'క్యూర్' పరిధిని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేస్తూ, హైదరాబాద్ నగరాన్ని విస్తరిస్తామన్నారు

# నేడు ప్రధాని మోడీ హైదరాబాద్ రాక

**మొదటిపేజీ తరువాయి**

ఇటు ప్రభుత్వం పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేశాయి. ప్రధాని మోదీ ఆదివారం మధ్యాహ్నం 2:50 నిమిషాలకు ప్రత్యేక విమానంలో బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి నేరుగా సభ జరిగే పరేడ్ గ్రౌండ్స్‌కు బయలుదేరుతారు.ప్రధాని పర్యటనను దృష్టిలో ఉంచుకుని పోలీసులు అత్యంత కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. పరేడ్ గ్రౌండ్స్ పరిసరాల్లో మూడంచెల భద్రతా వలయాన్ని నిర్మించారు. సుమారు 2,000 మందికి పైగా పోలీసులతో పాటు, ప్రత్యేక రక్షణ బృందాలు, స్నైపర్లు, మఫ్టీ పోలీసులు, క్విక్ రెస్పాన్స్ టీమ్స్ రంగంలోకి దిగాయి. ప్రధాని పర్యటన, బహిరంగ సభ కారణంగా సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకూ ఈ ఆంక్షలు అమల్లో ఉండనున్నాయి. ముఖ్యంగా బేగంపేట ఎయిర్‌పోర్ట్ నుంచి పరేడ్ గ్రౌండ్స్ వరకు వెళ్లే ప్రధాన రహదారులతో పాటూ సికింద్రాబాద్ పరిసరాల్లో వాహనాల రాకపోకలను నియంత్రించనున్నారు. వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని ట్రాఫిక్ పోలీసులు సూచించారు

## ఎపిలో పలువురు ఐఎఎస్‌ల బదిలీలు

**మొదటిపేజీ తరువాయి**

ప్రభుత్వం రిలీఫ్ ఇచ్చింది. పర్యావరణ, అటవీ శాఖ ప్రధాన కార్యదర్శి కాంతిలాల్ దండేకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించింది. ఈ ఉత్తర్వులు వెంటనే అమలులోకి వస్తాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు జీఓ ఆర్టీ నెంబర్ 918ను సీఎస్ జి.సాయి ప్రసాద్ జారీ చేశారు.

# బండికి సన్‌స్ట్రోక్

**మొదటిపేజీ తరువాయి**

ఈ ఘటనల కారణంగా బాలిక మానసికంగా తీవ్ర ఒత్తిడికి గురై రెండుసార్లు ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్టు తెలిపింది. కాగా పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. భగీరథ్‌పై కేసు నమోదు నేపథ్యంలో రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది.

**ఆరు గంటల హైడ్రామా తర్వాత కేసు నమోదు..!**

ఇదిలా ఉంటే, తన కుమారుడిపై కేసు నమోదు కాకుండా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ తీవ్ర ప్రయత్నాలు చేసినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో సుమారు ఆరు గంటలపాటు హైడ్రామా నడిచిన అనంతరం పోలీసులు పోక్సో కేసు నమోదు చేసినట్టు సమాచారం. దీనిపై శనివారం ఉదయం నుంచి మీడియాలో వార్తలు రావడంతో కేసు నమోదు చేసినట్టు తెలిసింది. ఇక గతంలో ఉత్తరప్రదేశ్‌లో కూడా బండి భగీరథ్‌పై వివాదాస్పద ఆరోపణలు వచ్చినట్టు ప్రచారం జరుగుతోంది. మహీంద్రా యూనివర్సిటీలో చదువుతున్న సమయంలో ఓ సహ విద్యార్థినిపై దాడి ఘటనలో కూడా ఆయన పేరు వినిపించిన సంగతి తెలిసిందే.

**నాపై హనీట్రాప్ చేశారు : బండి సంజయ్ కొడుకు భగీరథ్ ఫిర్యాదు**

స్నేహితులతో కలిసి తనతో పరిచయం పెంచుకుని స్నేహం పేరుతో సన్నిహితంగా ఉంటూ తనపై హనీట్రాప్ చేశారని, కావాలని తనపై తప్పుడు ఆరోపణలు చేస్తూ డబ్బులు డిమాండ్ చేస్తున్నారంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు భగీరథ్ కరీంనగర్ స్టేషన్‌లో ఈనెల 8న సాయంత్రం ఇచ్చిన ఫిర్యాదు వెలుగులోకి వచ్చింది. తన కూతురుకు మద్యం తాగించి పలుమార్లు లైంగికదాడికి పాల్పడ్డాడని భగీరథ్‌పై బాధితురాలి తల్లి హైదరాబాద్‌లో ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. పోక్సో కేసు నమోదు చేయాలనే డిమాండ్ సర్వత్రా వెల్లువెత్తింది. ఈ నేపథ్యంలో భగీరథ్ ముందు రోజే కరీంనగర్‌లో ఫిర్యాదు చేశాడన్న ఎఫ్ఐఆర్ కాపీ ఇప్పుడు బయటకి రావడం గమనార్హం

# అగ్ని పరీక్ష సక్సెస్

శుక్రవారం పరీక్షించినట్లు రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. హిందూ మహా సముద్ర ప్రాంతంలో విస్తారమైన ఏరియాలో వేర్వేరు చోట్ల వివిధ లక్ష్యాలను లక్ష్యంగా చేసుకుని పలు పేలోడ్‌లతో ఈ క్షిపణిని పరీక్షించినట్లు రక్షణ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది.

## నేడు సింగపూర్ కిమంత్రి లోకేష్ బృందం

**మొదటిపేజీ తరువాయి**

చేయనుంది. ఈ పర్యటన విద్యా, పారిశ్రామిక సహకారాలపై దృష్టిసారిస్తుంది. ఈ పర్యటనలో భాగంగా అంతర్జాతీయ అనుభవ కార్యక్రమాలు,నైపుణ్య శిక్షణా కార్యక్రమాలను కూడా చేపట్టనున్నారు. ఆంధ్రప్రదేశ్లో ఉత్తమపద్ధతులను అమలు చేసేందుకు మంత్రి లోకేష్ సింగపూర్లో నైపుణ్యాభివృద్ధి,
ఈ-గవర్నెన్స్, అంతర్జాతీయ భాగస్వామ్యాలను సమీక్షించనున్నారు. రాష్ట్రప్రభుత్వ పాఠశాల విద్యా ప్రమాణాలను ఉన్నతీకరించడానికి, అంతర్జాతీయ టెక్నాలజీ కారిడారు ఏర్పాటు చేయడానికి ఆయన చేస్తున్న నిరంతర ప్రయత్నాలకు అనుగుణంగా ఈ పర్యటన సాగనుంది. అలాగే ఏపీ ప్రభుత్వం అమలు చేస్తున్న పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరువయ్యేందుకు అనుసరించాల్సిన వ్యూహాలను కూడా ఈ పర్యటనలో తెలుసుకోనున్నారు. తద్వారామరింత మెరుగైన పాలనా విధానాలను అనుసరించేందుకు ఉన్న అవకాశాలపైఅధ్యయనం చేయనున్నారు. సంక్షేమంతో పాటు అభివృద్ధిని సమపాళ్లలోముందుకు తీసుకువెళ్తున్న ప్రభుత్వ గ్రాఫు మరింత పెరిగేలా చేయడమే ఈ పర్యటన ప్రధాన లక్ష్యం. ఇప్పటికే ఈ పర్యటనకు సంబంధించిన అనుమతులను ప్రభుత్వంఇచ్చింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్ ఉత్తర్వులు జారీచేశారు. మంత్రి నారా లోకేష్తోతో పాటు ఐటీ శాఖ కార్యదర్శి కాటంనేని భాస్కర్,పీయూష్ కుమార్ ఇతర ఉన్నతాధికారులు సింగపూర్ పర్యటనలో పాల్గొనను న్నారు. అయితే ప్రణాళిక, ఆర్థిక శాఖ అధికారులు పీయూష్ కుమార్, అనంత్‌శంకర్, సురేంద్ర ఇప్పటికే సింగపూర్ కు చేరుకున్నారు.

# ఉత్కంఠకు తెర

**మొదటిపేజీ తరువాయి**

వీసీకే, ఐయూఎంఎల్ మద్దతు తెలపడంతో ప్రభుత్వం ఏర్పాటుకు గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ లైన్ క్లియర్ చేశారు. ఈ మేరకు తమిళనాడు ముఖ్యమంత్రిగా విజయ్‌ను నియమిస్తూ లోక్‌భవన్ ఓ ప్రకటన విడుదల చేసింది. శనివారం గవర్నర్‌ను కలిసి తమకు మద్దతిచ్చిన పార్టీల లేఖలను అందజేసి ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని విజయ్ కోరారు. మెజార్టీ మార్క్ (118)కు చేరుకోవడంతో గవర్నర్ సమ్మతించారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఉదయం 10 గంటలకు చెన్నైలోని నెహ్రూ స్టేడియం వేదికగా టీవీకే చీఫ్ విజయ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. మే 13వ తేదీలోగా బల నిరూపణ చేసుకోవాలని సూచించారు. దీంతో ఇక తమిళనాడులో విజయ్ సారథ్యంలోని టీవీకే ప్రభుత్వం ఈనెల 10న కొలువు తీరనుంది. గవర్నర్ అపాయిమెంట్ ఇవ్వడంతో శనివారం సాయంత్ర లోక్‌భవన్‌లో ఆయనను విజయ్ కలుసుకున్నారు. టీవీకేకు మద్దతిస్తున్న కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ, వీసీకే, ఐయూఎంఎల్ నేతలు కూడా విజయ్ వెంట గవర్నర్‌ను కలిశారు. ఎమ్మెల్యేల మద్దతు లేఖలను విజయ్ గవర్నర్‌కు అందజేశారు. ప్రభుత్వం ఏర్పాటుకు అనుమతించాలని కోరారు. ఇందుకు గవర్నర్ సమ్మతించారు.

చెన్నైలోని నెహ్రూ స్టేడియంలో ప్రమాణస్వీకార కార్యక్రమం ఏర్పాటు చేశారు. విజయ్‌తో పాటు 9 మంది మంత్రులుగా ప్రమాణస్వీకారం చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. తదుపరి మంత్రి వర్గ విస్తరణలో భాగస్వామ్య పార్టీలకు అవకాశం కల్పిస్తారని తెలుస్తోంది. ఈనెల 4న వెలువడిన ఫలితాల్లో విజయ్ టీవీకే 108 సీట్లతో ఏకైక పెద్దపార్టీగా నిలిచింది. అయితే ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన 118 మంది ఎమ్మెల్యేల సంఖ్యా బలం లేకపోవడంతో ప్రభుత్వం ఏర్పాటుకు సంబంధించిన గవర్నర్ మూడుసార్లు విజయ్‌కు అనుమతి నిరాకరించారు. ఈనెల 10వ తేదీతో గవర్నర్ ఇచ్చిన గడువు ముగియనుండటంతో ఉత్కంఠ కొనసాగుతూ వచ్చింది. రెండు చోట్ల నెగ్గిన విజయ్ ఒకచోట వదులుకోవాల్సి ఉండటంతో టీవీకే బలం 107కు చేరింది. కాంగ్రెస్ పార్టీ నుంచి ఐదుగురు ఎమ్మెల్యేలు, వామపక్షాల నుంచి నలుగురు ఎమ్మెల్యేలు మద్దతు ఇవ్వడంతో అది 116కు చేరింది. అయితే మరో ఇద్దరు ఎమ్మెల్యేల మద్దతుపై సస్పెన్స్ కొనసాగుతూ వచ్చింది. ఎట్టకేలకు ఇద్దరు ఎమ్మెల్యేలున్న వీసీకే బేషరుతుగా టీవీకేకు మద్దతు తెలిపింది. దీంతో పూర్తి సంఖ్యాబలం చేకూరిన విజయ్ నాలుగోసారి గవర్నర్ అపాయింట్‌మెంట్ కోరారు. అయితే అప్పుడు కూడా సస్పెన్స్ కొనసాగింది. కేరళ పర్యటన ఉండటంతో గవర్నర్ అందుబాటులో లేరని చెప్పిన లోక్‌భవనన్ వర్గాలు ఆ తర్వాత కొద్దిసేపటికే గవర్నర్ పర్యటన రద్దయిందంటూ ఆపాయింట్‌మెంట్ ఖరారు చేసింది. దీంతో నాలుగోసారి గవర్నర్‌ను కలిసిన విజయ్ పూర్తి సంఖ్యాబలాన్ని గవర్నర్ ముందుంచారు. దీంతో ప్రభుత్వం ఏర్పాటుకు లైన్ క్లియర్ అయింది. ప్రభుత్వ ఏర్పాటులో టీవీకేకు మద్దతు ఇస్తున్న వీసీకే.. క్యాబినెట్ బెర్త్‌లు మాత్రం వద్దని చెప్పింది. 'మేం ప్రభుత్వంలో చేరబోం. వెలుపలి నుంచే మద్దతు ఇస్తాం. భవిష్యత్‌లో ప్రభుత్వంలో భాగం అవుతామా లేదా..? అన్నది చెప్పలేం.

# పోష్ చట్టం: కార్యస్థలాల్లో మహిళల సురక్షకు గట్టి కవచం.

**ఆంధ్ర ప్రగతి కర్నూలు టౌన్ మే 09:**
జిల్లా యువజన సంక్షేమ శాఖ సెట్కూరు వారి ఆధ్వర్యంలో రవీంద్ర మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో పోష్ చట్టం మరియు మహిళా సాధికారకత అనే అంశంపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో సెట్కూరు సీఈఓ డాక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ కార్యస్థలాల్లో మహిళలపై లైంగిక వేధింపులను నిరోధించేందుకు 'పోష్ చట్టం' ప్రధాన ఆయుధంగా మారిందని,2013 డిసెంబర్ 9న అమలులోకి వచ్చిన ఈ చట్టం, మహిళలకు సురక్షిత పని వాతావరణాన్ని కల్పిస్తూ, వేధింపులకు వేగవంతమైన పరిష్కారాలు అందిస్తుందని తెలిపారు.

ప్రధాన వక్త డాక్టర్ మాధవి శ్యామల పోష్ చట్టం పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 10 మంది లేదా అంతకంటే ఎక్కువ ఉద్యోగులున్న సంస్థలు ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటీ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని,ఫిర్యాదు చేసిన మహిళలు 3-6 నెలల్లోపు న్యాయం పొందవచ్చని వివరించారు.






విశాఖా జడ్జిమెంట్ (1997) నుంచి ప్రారంభమైన ఈ పోరాటంలో ప్రివెన్షన్ ఆఫ్ సెక్సువల్ హరాస్మెంట్ అట్ వర్క్ ప్లేస్ చట్టం మైలురాయిగా నిలిచిందని తెలిపారు.

జిల్లా కలెక్టర్లను డిస్ట్రిక్ట్ ఆఫీసర్లుగా నియమించడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో కూడా అమలు బలపడిందని,అధికారులు, విద్యార్థులు మరియు ప్రజలు అందరూ ఈ చట్టం గురించి తెలుసుకోవాలని, మహిళల సురక్షకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

జిల్లా వినియోగదారుల కమిషన్ సభ్యురాలు నజీమా కౌసర్ వినియోగదారుల రక్షణ చట్టం పై అవగాహన కల్పించారు. ఈ చట్టం వినియోగదారులకు తప్పుదారి పట్టించే ప్రకటనలు, డిఫెక్టివ్ వస్తువులు, సేవల లోపాలపై ఫిర్యాదు చేసే సౌలభ్యాన్ని అందిస్తుందని తెలిపారు.

ఈ-కామర్స్, ఆన్‌లైన్ లావాదేవీలు కూడాఈ చట్టం పరిధిలోకి చేర్చబడ్డాయన్నారు.

వినియోగదారులు జిల్లా, రాష్ట్ర, జాతీయ కమిషన్ల ద్వారా మరియు ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా కూడా పిర్యాదు చేయవచ్చు అన్నారు.

ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఉషశ్రీ, సెట్కూరు సిబ్బంది నిదీష్ కుమార్, శ్రీనివాస్ సింగ్, మౌలాలి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పాలనలోనే దళిత, క్రైస్థవులకు రక్షణ,న్యాయం

**సీఎం చంద్రబాబు దృష్టికి దళిత, క్రైస్థవుల న్యాయమైన డిమాండ్ తీసుకెళ్లుతా.**

**నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.**




**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా మే 09:**
దళితుల భవిష్యత్ కోసం ఆనాడే డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్, బాబు జాగ్జీవన్ రామ్ లు పనిచేసి రాజ్యాంగం ద్వారా దళితులకు హక్కులు, రక్షణ కల్పించారని, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అంతరానితన నిర్మూలనకు, దళితులకు పక్కాగృహాలు, సాగు భూమి అందించారని, దళితుల రక్షణకు ఎస్. సి. కమిషన్ ఏర్పాటు చేసిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదేనని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. శనివారం నంద్యాల ఎస్ పి జి మైధానంలోని రైడర్ మెమోరియల్ హాల్ లో దళిత, క్రైస్థవుల రాష్ట్ర గర్జన జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ దళిత, క్రైస్తవులకు స్వతంత్ర్య భారత దేశంలో తెలుగుదేశం పాలన దివంగత ఎన్ టీ ఆర్, విజనరీ లీడర్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో న్యాయం జరిగిందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, విభజిత ఆంధ్రప్రదేశ్ లో సీఎం చంద్రబాబు దళిత, క్రైస్థవుల అభ్యున్నతికి అంకితభావంతో పని చేస్తున్నారని, ఎస్. సి కార్పొరేషన్ ఏర్పాటు చేసి సాగుభూమి అందించారని, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ దళిత బిడ్డల ఉన్నత చదువులకు ప్రత్యేక నిధులు కేటాయించి ప్రోత్సాహిస్తున్నారన్నారు. మీ న్యాయమైన డిమాండ్ ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లుతానని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. నంద్యాల పార్లమెంట్ ఎన్నికల్లో దళిత, క్రైస్థవులు తన విజయానికి పూర్తి సహకారం అందించారని, మీ మేలు మరువలేనిది అన్నారు. పార్లమెంట్ దృష్టికి మీ సమస్య తీసుకొని వెళతానని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి హామీ ఇచ్చారు. పార్లమెంట్ పరిధిలో మీకు ఏ సమస్య ఉన్నా తనను సంప్రదించండని కోరారు. దళిత కుటుంబాలు అంటే బైరెడ్డి కుటుంబంకు ఎంతో గౌరవం అని, టీడీపీ ఎమ్మెల్యే గా ఉన్న మా నాన్న బైరెడ్డి రాజశేఖరరెడ్డి మా గ్రామ సమీపంలో ఉన్న సంకిరేణిపల్లె గ్రామ సభ వద్ద దీనంగా ఏడుస్తున్నా రెండేళ్ల బాలికను చూసి ఎవరి బిడ్డ అని మా నాన్న గ్రామస్థులను ఆరా తీయగా మా గ్రామ దళిత కాలనీ బిడ్డ ఇటీవల వారి అమ్మా, నాన్న చనిపోయారు అనగానే గ్రామస్థుల అనుమతితో ఆ ఆడపిల్లను మా ఇంటికి తీసుకొచ్చి, మాతో సమానంగా ఉన్నత చదువు అందించి, బెంగళూరులో ప్రముఖ ఐ టీ కంపెనీలో జాబ్ చేస్తూ, ఇటీవల ఘనంగా పెళ్లి చేశారని, సమానత్వంకు మా బైరెడ్డి కుటుంబం ఇస్తున్న గౌరవం ఇదే అని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దళిత, క్రైస్థవుల రక్షణకు, వారి భవిష్యత్ కు కట్టుబడి పనిచేస్తున్నారని, సీఎం చంద్రబాబు ద్వారా మీకు న్యాయం జరుగుతుందని, టీడీపీ మీకు అండగా ఉంటుందన్నారు. నంద్యాల జిల్లా టీడీపీ యువ నాయకులు ఎన్ ఎం డి ఫయాజ్ మాట్లాడుతూ దళిత, క్రైస్థవులకు టీడీపీ తోనే మేలు జరుగుతుందని, మీకు టీడీపీ అండగా, రక్షణగా ఉంటుందన్నారు.

ఈ కార్యక్రమంలో కేంద్ర ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాధ్ రెడ్డి, ఎనుముల రాజకుమార్, వేల్పుల. విజయ్ కుమార్, కేడెం విశ్వనాధం తో పాటు రాష్ట్రంలోని ప్రముఖ దళిత, క్రైస్థవ సంఘాల ప్రతినిధులు, ఫాస్టర్లుపాల్గొన్నారు.

# మెగా కార్డన్ సెర్చ్ ఆపరేషన్ డే

**మాదకద్రవ్యాల ను పూర్తిగా అరికట్టే దిశగా "ఆపరేషన్ వజ్రప్రహార్" లో భాగంగా విస్తృత తనిఖీలు.**

**సరైన పత్రాలు లేని 11 వాహనాలు స్వాధీనం.**






**ఆంధ్ర ప్రగతి కర్నూలు జిల్లా క్రైమ్ మే 09:**
జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు చేపట్టిన ప్రత్యేక కార్యక్రమం "ఆపరేషన్ వజ్రప్రహార్" లో భాగంగా రాష్ట్ర డిజిపి శ్రీ హరీష్ కుమార్ గుప్తా ఐపియస్ఆదేశాల మేరకు ఈగల్ ఐజి ఆకే రవి కృష్ణ ఐపియస్ పర్యవేక్షణలో, కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ఆధ్వర్యంలో జిల్లాలోని పత్తికొండ, ఎమ్మిగనూరు సబ్ డివిజన్ లలో శనివారం మెగా కార్డన్ & సెర్చ్ ఆపరేషన్ విస్తృతంగా నిర్వహించారు.

పత్తికొండ సబ్ డివిజన్ ఆలూరు పట్టణం లో, ఎమ్మిగనూరు సబ్ డివిజన్ ఎమ్మిగనూర్ పట్టణం లోని లక్ష్మీపేట, సంజీవయ్య నగర్, తిలక్ నగర్, ఎల్లమ్మబీడు ఏరియా లలో కార్డన్ సెర్చ్ ఆపరేషన్ లు నిర్వహించారు. మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా మరియు సంబంధిత నేరాలను అరికట్టడమే లక్ష్యంగా విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. 270 మంది ని తనిఖీలు చేశారు. 80 వాహనాలను తనిఖీలు చేశారు. సరైన పత్రాలు లేని 11 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.

మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక , చట్టపరమైన దుష్పరిణామాల గురించి అవగాహన కల్పించారు.

గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, కుటుంబ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతుందని వివరించారు.

ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే ఏపీ ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

సమాచారం ఇచ్చే వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా పోలీసు అధికారులు, సిబ్బంది మరియు ప్రజలతో కలిసి మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడాలని ప్రతిజ్ఞ చేయించారు.

సమాజాన్ని డ్రగ్స్ రహితంగా మార్చడంలో ప్రజల సహకారం ఎంతో ముఖ్యమని ఈ సందర్భంగా పోలీసు అధికారులు పేర్కొన్నారు.

మాదకద్రవ్యాల ను పూర్తిగా అరికట్టే దిశగా "ఆపరేషన్ వజ్రప్రహార్" లో భాగంగా ఇలాంటి దాడులు నిరంతరం కొనసాగుతాయని పోలీసు అధికారులు తెలిపారు.


ప్రజల సహకారంతో డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పత్తికొండ డిఎస్పీ వెంకట్రామయ్య, ఎమ్మిగనూరు డిఎస్పీ భార్గవి, సిఐలు,ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# దేవాలయాల అభివృద్ధికి 2 కోట్ల నిధులు మంజూరు.

**న్యాయ,మైనార్టీ శాఖామాత్యులు ఎన్ఎండి ఫరూక్ కు ధన్యవాదాలు తెలిపిన గ్రామస్తులు.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 09:**
నంద్యాల నియోజకవర్గం గోస్పాడు మండలంలో రెండు గ్రామాల్లో దేవాలయాల అభివృద్ధికి 2 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని గోస్పాడు మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ కాటంరెడ్డి తులసీశ్వర రెడ్డి పేర్కొన్నారు. గోస్పాడు మండలంలోని తేళ్లపూరి గ్రామంలోని శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయము కు కోటి, ఎం.కృష్ణాపురం గ్రామానికి చెందిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం కు కోటి రూపాయలు మంజూరైందని అన్నారు. ఈ సందర్భంగా గోస్పాడు మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ కాటంరెడ్డి తులసీశ్వర రెడ్డి మాట్లాడుతూ 140 ఏళ్ల చరిత్ర కలిగిన పురాతన దేవాలయాలు చరిత్రకు సాక్షాలన్నారు. కాలానికి అనుగుణంగా దేవాలయాలు అభివృద్ధికి నోచుకోక పోవడంతో ప్రజలు మంత్రి ఫరూక్ దృష్టికి తీసుకొచ్చారని . రెండు గ్రామాల్లో ఉన్న దేవాలయాలను న్యాయ శాఖ, మైనార్టీ శాఖామాత్యులు ఎన్ఎండి ఫరూక్ సందర్శించారన్నారు . ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చి దేవాలయాల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారని . మంత్రి ఫరూక్ హామీ మేరకు ప్రభుత్వం రెండు దేవాలయాలకు 2 కోట్లు నిధులు మంజూరు చేసిందన్నారు. దేవాలయాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయించిన మంత్రి ఫరూక్ కు గోస్పాడు మండలం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



COE/899/2026-P. SEC-ENDOWMENTS

Office of the Commissioner,
Endowments Department, A.P, Gollapudi.

Memo.No.P/COE/899/2026-107, Dt:01-05-2026

Sub: Endowments Department – C.G.F – Sanction of C.G.F aid to Sri Chennakesava Swamy Temple, Tellapuri (V), Gosapadu (M), Nandyal District – Accorded - Orders – Issued.

Ref: 1. Lr.No.A3/2136/2024, Adm Dt.20.12.2025 from District Endowments Officer, Endowments Department, Nandyala District.
2. Minutes of the CGF Meeting on 09.04.2026.

...

The C.G.F Committee has approved the Minutes of the meeting in the reference 2nd cited, approving the proposals for sanction of an amount of Rs.80,00,000/- from C.G.F for the following work in the subject Temple, subject to deposit of Matching Contribution as follows.

| Sl.No | Name of the Works | Estimated Amount (Rs) | Matching Contribution (Rs) | C.G.F. Sanction (Rs) |
|---|---|---|---|---|
| 1 | Restoration of Temple | 1,00,00,000 | 20,00,000 | 80,00,000 |

The Executive Officer / Executive Authority of the subject institution is requested to deposit the Matching Contribution within one (1) month and submit certificate from the Bank as proof of Deposit of Matching Contribution through the District Endowments Officer, so as to issue Administrative Sanction proceedings. No grant will be sanctioned from CGF if Matching Contribution is not deposited with in one (1) month from the date of this memo.

The Executive Authority is specifically instructed not to proceed for calling of tenders without depositing the Matching Contribution and without obtaining necessary administrative and technical sanctions.

K RAMA CHANDRA MOHAN
COMMISSIONER(F.A.C)

To
1. The Executive Authority of the Subject Temple. (Through Sl.No.4)
2. The Executive Engineer, Endowments, Kurnool.
3. The Dy.Executive Engineer, Endowments, Kurnool.
4. The District Endowments Officer, Endowments, Nandyala District.
5. Copy to Sthapathy in Head Office. (Through Sl.No.6)
6. Copy to "S" Section in Head Office.
7. Stock File / Extra.

Digitally signed by RAMACHANDRA MOHAN KODURI
Date: 01-05-2026 08:28:18




# అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ సీఎం చంద్రబాబు ప్రభుత్వం.

**..నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.**



**ఆంధ్ర ప్రగతి పగిడాల మే 09:**
గ్రామాల్లో అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఉమ్మడి ప్రభుత్వం అని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.



శనివారం నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం పగిడ్యాల మండలం నెహ్రూ నగర్ గ్రామంలో రూ. 25 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్లను ప్రారంభించి, మూర్వకొండ శ్రీ అభయాంజనేయ స్వామి, నెహ్రూ నగర్ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయాల ధ్వజ స్థంబాలు, విగ్రహాలు ప్రతిష్ట మహోత్సవాలలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పాల్గొన్నారు.

ఈ సందర్బగా ఆమె మాట్లాడుతూ ఆనాడు రెండు సార్లు ఎమ్మెల్యేగా చేసిన సమయంలో మా నాన్న బైరెడ్డి రాజశేఖరరెడ్డి గ్రామాల్లో చేపట్టిన సిమెంట్ రోడ్లు, చెక్ డ్యామ్ లు, నీటి కుంటలు నేటికీ ప్రజలకు ఉపయోగపడడం సంతోషంగా ఉందని, సీఎం చంద్రబాబు ద్వారానే అభివృద్ధి సాధ్యం అన్నారు. ఈ రూ.25 లక్షలే కాదు గ్రామానికి మరికొంత నిధులు మంజూరు చేసి నెహ్రూ నగర్ ను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తా అన్నారు. ఒకే సారి రెండు నూతన శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయాల్లో జరిగే పూజ కార్యక్రమాల్లో పాల్గొనడం నా అదృష్టమని ఎంపీ డాకర్ బైరెడ్డి శబరి అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ కట్టుబడి శ్రీనివాస నాయుడు, మాజీ జడ్పీటీసీ నాగేశ్వరావు, బి ఎస్ ఎన్ ఎల్ సలహా కమిటీ సభ్యులు కురువ రమేష్, రఘురామిరెడ్డి, సుధాకర్ రెడ్డి, జయరామిరెడ్డి, మురళి, ధర్మ క్షేత్ర, పి ఆర్ డి ఈ, ఏ ఈ, తహసీల్దార్, గ్రామ టీడీపీ నాయకులు, ఆలయాల కమిటీ పెద్దలు పాల్గొన్నారు.

# ఇంధనం కొరకు అన్వేషణ.

**ఆంధ్ర ప్రగతి మహానంది మే 09:**
ఇంధనం కొరకు అన్వేషణ ప్రారంభమైంది. మహానంది మండలంలోని బొల్లవరం, తమ్మడపల్లె, నందిపల్లె గ్రామాలతో పాటు సిరివెళ్ల, రుద్రవరం, నంద్యాల తదితర మండలాల్లోని వివిధ గ్రామాల్లో ఇంధనం కోసం ప్రభుత్వం అన్వేషణ ప్రారంభించింది. అమెరికా, ఇరాన్ ఇజ్రాయిల్, యుద్ధం కారణంగా ఇంధనం అక్కడినుండి దిగుమతి ఇబ్బందికరంగా మారడంతో కొంత సమస్య నెలకొన్నట్టు తెలుస్తుంది. రానున్న రోజుల్లో ఇలాంటి సమస్యలను అధిగమించడానికి ప్రభుత్వం అన్వేషణ ప్రారంభించినట్లు సమాచారం. ఇప్పటికే అధిక మొత్తంలో యంత్రాలను ఉపయోగించి డ్రిల్లింగ్ ప్రారంభించినట్లు తెలుస్తుంది. వర్షాకాలం ప్రారంభం అయ్యే లోపు అన్వేషణ పూర్తి చేసి నివేదికలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చేరవేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఆయా గ్రామాల్లోని రైతులు తమ భూముల్లో చేస్తున్న డ్రిల్లింగ్ పై ఆసక్తిగా గమనిస్తున్నట్లు తెలుస్తుంది. ఒకవేళ రానున్న రోజుల్లో ఇంధనం నిలువలు భూముల్లో ఉన్నట్లు తేలితే తమకు లాభమా నష్టమా అని రైతులు అంచనాలు వేసుకుంటున్నట్లు తెలుస్తుంది.



# కొత్తూరు సుబ్బరాయునిలో దినసరి వేతన సిబ్బంది ఆకస్మిక మృతి..!

**ఆంధ్ర ప్రగతి పాణ్యం/కొత్తూరు మే 09:**
ప్రముఖ శైవక్షేత్రం పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానము నందు ప్రతి ఆది, మంగళ వారముల యందు దినసరి వేతనం పై పని చేయుచున్న ఇద్దరు సిబ్బంది శుక్రవారం ఆకస్మికంగా మృతి చెందారు. కౌలూరు గ్రామానికి చెందిన మునిస్వామి (50), కొత్తూరు గ్రామానికి చెందిన జి.లక్ష్మి రమణ (70) ఆకస్మికంగా మృతి చెందారు. వారికి ఈవో రామక్రిష్ణ ఆదేశముల మేరకు దేవస్థాన అధికార సిబ్బంది 10వేల రూపాయలు దహన సంస్కారము నిమిత్తము కుటుంబ సభ్యులకు అందజేశారు. వారి మృతి పట్ల ఆలయ అర్చకులు సిబ్బంది సంతాపం తెలిపి ప్రగాఢ సానుభూతి తెలిపారు.



# నంద్యాల సమ్మర్ కామెడీ షో పోస్టర్ విడుదల.

**..ముఖ్య అతిథిగా రావాలని మంత్రి ఎన్ఎండి ఫరూక్ కి ఆహ్వానం.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 09:**
నంద్యాల పట్టణంలో 24వ తేదీ ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు స్థానిక ఆత్మకూరు బస్టాండ్ దగ్గర ఉన్న డివైఆర్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించనున్న భారీ వినోద కార్యక్రమం "సమ్మర్ కామెడీ షో" కి సంబంధించిన పోస్టర్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ఈరోజు నంద్యాలలోని వారి కార్యాలయంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమాన్ని నంద్యాల సిటీ ఎస్.కె ఫర్నిచర్ అధినేత సుభాన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ వేసవి సెలవుల్లో ప్రజలకు మంచి వినోదాన్ని అందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని అన్నారు. నిర్వాహకులు సుభాన్ మరియు వారి బృందానికి మంత్రి ఫరూక్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కామెడీ షోలో ప్రముఖ టీవీ కళాకారులు, మిమిక్రీ ఆర్టిస్టులు మరియు సింగర్స్ పాల్గొని ప్రేక్షకులను అలరించనున్నారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఎస్.కె సుభాన్, అమీర్, విజయ్ హుస్సేన్ వల్లి తదితరులు పాల్గొన్నారు



# దొంగతనం కేసులో ముద్దాయి అరెస్ట్.

## ..42 గ్రాముల బంగారం చైన్ ను, ఒక స్కూటీ స్వాదీనం.

## ..ఆళ్లగడ్డ డి.ఎస్.పి శ్రీనివాసరావు.

**ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ క్రైమ్ మే 09:**





29వ తేదీ శనివారం నాడు కొండాపురం గ్రామం నందు పిర్యాది చవ్వ. రామలక్ష్మమ్మ ఇంటి వద్దకు రాత్రి సుమారు 07.30 గంటలకు గుర్తు తెలియని వ్యక్తి మట్టి భూసార పరీక్షలు చేయాలని వచ్చినాను అని ఇంట్లో కి వెళ్ళి పరీక్ష చేయడానికి ఐసు ముక్కలు తీసుకు రమ్మని చెప్పగా చవ్వ రామలక్ష్మమ్మ ఐసు ముక్కలు తీసుకు రావడానికి ఇంటిలోకి వెళ్ళగా ఆ వ్యక్తి వెనుకనే ఇంటిలోకి వెళ్ళి చన్వ రామలక్ష్మమ్మ గొంతు పట్టుకొని, కొట్టి ఆమె మెడలోని బంగారు గొలుసు తీసుకొని పారిపోయాడు అని పిర్యాదు మేరకు క్రైమ్ నెంబర్19/2026 యు/సెక్షన్ 309(6), బిఎన్ఎస్ గా కేసు నమోదు చెయ్యడం జరిగింది. అనంతరం నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాలమేరకు ఆళ్లగడ్డ డి.ఎస్.పి శ్రీనివాస రావు ఆధ్వర్యములో, ఆళ్ళగడ్డ రూరల్ సర్కిల్ సిఐగారైన బి వి రమణ, మరియు దొర్నిపాడు పోలీస్ స్టేషన్ ఎస్ఐ శ్రీకాంత్ కేసు విచారణ చెపట్టగా ఈదినము అనగా 09.05.2026వ తేదీన ముద్దాయి గురించి రాబడిన సమాచారం మేరకు ఉదయం 10.00 గంటల సమయములో దొర్నిపాడు మండలం భాగ్యనగరం గ్రామానికి వెళ్లే రోడ్డులో గల భాగ్య నగరం గ్రామ సమీపం లో శ్రీ మణికంట రూరల్ వేర్ హౌస్ గోడౌన్ వద్ద ముద్దాయి అయిన పయిడెల జగన్మోహన్ రెడ్డి తండ్రి శివ నాగేశ్వర రెడ్డి వయసు 34 సం. లు కొండాపురం గ్రామం దొర్నిపాడు అను అతని అరెస్ట్ చేసి అతని వద్ద నుండి సుమారు 42 గ్రాముల బంగారం చైన్ ను విలువ సుమారు రూ ఆరు లక్షల రూపాయలు ఉంటుంది మరియు ఒక స్కూటీ దాని విలువ రూ ఒక లక్ష రూపాయలు కలిగి ఉంటుంది. మొత్తం ఏడు లక్షల రూపాయల విలువ గల వస్తువులను స్వాదీనం చేసుకొని ముద్దాయిని ఆళ్ళగడ్డ రూరల్ జ× గారు అరెస్టు చేసి రిమాండ్ కు పంపడమైనది. ఈ కేసు ను 10 రోజులలోనే ఛేదించి ముద్దాయిని అరెస్ట్ చేసిన సిఐ,ఎస్ఐ ని సిబ్బందిని డీఎస్పీ అభినందించడమైనది

# ఈనెల 12న హనుమాన్ జయంతి ర్యాలీని విజయవంతం చేయండి.

## --నంద్యాల జిల్లా బీజేపీ అధ్యక్షుడు అభిరుచి మధు పిలుపు.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 09:** హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ఈ నెల 12వ తేదీ మంగళవారం నిర్వహించనున్న శోభాయాత్రలో హిందూ బంధువులందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని నంద్యాల జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు అభిరుచి మధు పిలుపునిచ్చారు. విశ్వ హిందూ పరిషత్, బజరంగ్ దళ్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ వేడుకలు అత్యంత వైభవంగా జరగనున్నాయని ఆయన పేర్కొన్నారు.

**టెక్కె మార్కెట్ యార్డ్ నుండి ప్రారంభం**

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంగళవారం ఉదయం నంద్యాలలోని టెక్కె మార్కెట్ యార్డ్ నుంచి ఈ హనుమాన్ జయంతి భారీ ర్యాలీ ప్రారంభమవుతుందని తెలిపారు. భక్తులు, హిందూ ధర్మ అభిమానులు స్వచ్ఛందంగా తరలివచ్చి హనుమత్ నామస్మరణతో పట్టణాన్ని మారుమోగించాలని కోరారు.

**హిందూ ఐక్యత వర్ధిల్లాలి**

"హనుమాన్ జయంతి కేవలం ఒక పండుగ మాత్రమే కాదు, అది హిందువులందరి ఆత్మగౌరవ ప్రతీక. మనమంతా హిందూ బంధువులుగా కలిసిమెలసి ఉండాలి. ఈ ర్యాలీ ద్వారా హిందూ ఐక్యతను చాటిచెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది" అని మధు ఉద్ఘాటించారు. హిందువులందరూ ఏకతాటిపైకి వచ్చి ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# సీఎం చంద్రబాబుగారికి ధన్యవాదాలు.

## ..బుడగ జంగాల చిరకాల కోరికను నెరవేర్చిన ఘనత కూటమి ప్రభుత్వానిది.

## ..బుడగ జంగాలకు ఎస్సీల ఇచ్చే పథకాలు ఇవ్వాలనే నిర్ణయం చారిత్రాత్మక నిర్ణయం.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 09:**ముఖ్యమంత్రి చంద్రబాబు మాటిచ్చారంటే....అది నెరవేరుస్తారనడానికి ఇది నిలువెత్తు నిదర్శనం.బుడగ జంగాల సామాజికవర్గం తరపున సీఎం చంద్రబాబుకి హృదయపూర్వక కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు.బుడగ జంగాల సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యం ఇది తధ్యం. మీడియా సమావేశంలో మాట్లాడుతన్న బేడా బుడగజంగాల రాష్ట్ర అధికార ప్రతినిధి, నంద్యాల 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ టీడీపీ ఇంచార్జి తాటికొండ బుగ్గరాముడు.

# శ్రీశైలం భక్తులకు సైబర్ నేరగాళ్ల టోపీ

## నకిలీ వెబ్‌సైట్‌తో దర్శనం, రూమ్ బుకింగ్స్

**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 09:**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీశైలంలో మరోసారి సైబర్ నేరగాళ్ల నకిలీ వెబ్‌సైట్ల దందా బయటపడింది. ఢిల్లీకి చెందిన 27 మంది భక్తులను సైబర్ కేటుగాళ్లు మోసం చేసిన ఘటన కలకలం రేపుతోంది. భక్తులు వసతి కోసం 'మల్లికార్జున సదన్' పేరుతో ఉన్న నకిలీ వెబ్‌సైట్ ద్వారా రూమ్స్ బుక్ చేసుకున్నారు. ఫేక్ ఐడితో భక్తుల నుంచి రూ.15,000 వసూలు చేసినట్లు తెలిసింది. ఆన్‌లైన్‌లో చెల్లింపులు చేసిన తర్వాత భక్తులు శ్రీశైలం చేరుకున్నప్పుడు అసలు విషయం బయటపడింది. మల్లికార్జున సదన్ వద్దకు చేరుకున్న భక్తులు తమ బుకింగ్‌లు రికార్డులో లేకపోవడంతో మోసపోయినట్లు గుర్తించారు. వెంటనే వారు ఆలయ అధికారులను, పోలీసులను సంప్రదించి ఫిర్యాదు చేశారు. గతంలో కూడా ఇదే మల్లికార్జున సదన్ పేరుతో నకిలీ వెబ్‌సైట్‌లు సృష్టించి భక్తులను మోసం చేశారు. సైబర్ నేరగాళ్లు మళ్లీ అదే విధంగా భక్తులను టా÷–గ్గ÷ట్ చేయడం ఆందోళన కలిగిస్తోంది. సైబర్ కేటుగళ్ళ చేతిలో మోసపోయిన 27 భక్తులకు ఆలయ ఈవో శ్రీనివాసరావు ఉచితంగా దర్శనం, వసతి కల్పించారు .

# చిన్న గ్రామం- సాధారణ కుటుంబం

## కానీ అసాధారణమైన లక్ష్యం..!



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా మే 09:**

పట్టుదల, కష్టం, ఆత్మవిశ్వాసం ఉంటే ఎలాంటి అడ్డంకులైనా దాటవచ్చని నిరూపిస్తోంది నంద్యాల జిల్లా ఉయ్యాలవాడ మండలం హరివరం గ్రామానికి చెందిన 13 ఏళ్ల శన్ముక ప్రియ చిట్టి. చిన్న వయసులోనే బేస్‌బాల్ క్రీడపై ఆసక్తి పెంచుకున్న ఈ బాలికడ కఠిన సాధనతో రాష్ట్ర స్థాయిలో తన ప్రతిభను చాటింది. ఇప్పుడు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికై గ్రామానికే కాదుడ మొత్తం నంద్యాల జిల్లాకే గర్వకారణంగా మారింది.కర్నూలు జిల్లా గోనెగండ్ల మండలంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి బేస్‌బాల్ పోటీల్లో 23 జిల్లాలకు చెందిన 506 మంది క్రీడాకారులు పాల్గొనగాడ అందరిలోనూ ప్రత్యేక ప్రతిభ కనబరిచిన శన్ముక ప్రియ జాతీయ జట్టుకు ఎంపిక కావడం విశేషం. త్వరలో భువనేశ్వర్‌లో జరగనున్న జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశాన్ని దక్కించుకుంది.

ఈ చిన్నారిలో ఉన్న క్రీడా ప్రతిభను ముందుగానే గుర్తించిన శ్యామల చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ డాక్టర్ శ్యామలడ ఆమెకు ఆర్థికంగా, మానసికంగా ప్రోత్సాహం అందించారు. గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయాలంటే ఇలాంటి ప్రోత్సాహం ఎంతో అవసరమని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

ఇప్పుడు హరివరం గ్రామం మొత్తం శన్ముక ప్రియ విజయాన్ని సంబరంగా భావిస్తోంది. జాతీయ స్థాయిలో కూడా అద్భుత ప్రతిభ కనబరిచిడ భవిష్యత్తులో తైవాన్‌లో జరిగే అంతర్జాతీయ బేస్‌బాల్ పోటీలకు ఎంపిక కావాలని గ్రామస్తులు, క్రీడాభిమానులు ఆకాంక్షిస్తున్నారు. చిన్నారి విజయగాథడ ఇప్పుడు ఎంతోమంది గ్రామీణ బాలికలకు స్ఫూర్తిగా మారుతోంది.



# యాగంటి బసవన్న గోశాలలో ఉచిత వివాహ సేవలు ప్రారంభం.

## ..గోవుల సంరక్షణతో పాటు సామాజిక సేవలో ముందున్న బుర్ర వెంకటేశ్వర్లు.

**ఆంధ్ర ప్రగతి బనగానపల్లె, మే 09:**

నంద్యాల జిల్లా బనగానపల్లె మండలంలోని ఎర్రమల కొండల్లో వెలసిన యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానం ఆవరణలో ఉన్న బసవన్న గోశాలలో శనివారం గోశాల అధినేత బుర్ర వెంకటేశ్వర్లు విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండలంలోని తన స్వగ్రామమైన పండ్లాపురంలో గత కొన్ని సంవత్సరాలుగా వందకు పైగా గోవులను పెంచుతున్నట్లు తెలిపారు. అలాగే 2020 సంవత్సరం నుంచి బసవన్న గోశాలను నిర్మించి, గోవుల సంరక్షణకు అన్ని విధాల సదుపాయాలు కల్పిస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు.యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానం స్వామివారి అనుగ్రహంతో పాటు నందవరం శ్రీ చౌడేశ్వరి అమ్మవారి ఆలయం ఆశీస్సులతో ఈ సేవలను కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు.గోశాలలోని గోవుల పాలతో భక్తులు స్వామివారికి అభిషేకాలు నిర్వహించేందుకు పాలను తీసుకెళ్తున్నారని తెలిపారు. తల్లిపాలు లేని చిన్నారులకు గోవు పాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని భావించి అనేక మంది ప్రజలు ఇక్కడికి వచ్చి పాలు తీసుకుపోతున్నారని చెప్పారు.





ఎప్పుడైనా గోవు పాలు అవసరమైతే బసవన్న గోశాలకు వచ్చి పొందవచ్చని ఆయన కోరారు.

అలాగే బనగానపల్లె నియోజకవర్గ సగర ఉప్పర సంఘం అధ్యక్షుడిగా ఉన్న బుర్ర వెంకటేశ్వర్లు, కులమత భేదాలు లేకుండా అన్ని వర్గాల ప్రజలు బసవన్న గోశాలలో వివాహాలు నిర్వహించుకోవచ్చని తెలిపారు. వివాహ తేదీ కోసం 10 నుంచి 15 రోజుల ముందుగా పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ఒకసారి తేదీ ఖరారైన తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ మార్పులు ఉండవని స్పష్టం చేశారు.వివాహాలకు అవసరమైన వంట సామగ్రి, డెకరేషన్, కుర్చీలు తదితర సామగ్రి సుమారు 1500 మందికి సరిపడే విధంగా ఉచితంగా అందుబాటులో ఉంచుతున్నట్లు వెల్లడించారు.

ఈ సేవలకు శ్రీకారం చుడుతూ శనివారం సగర కుటుంబానికి చెందిన రెడ్డప్ప వివాహాన్ని బసవన్న గోశాలలో నిర్వహించారు. పెళ్లి కుమారుడికి తల్లిదండ్రులు లేకపోవడంతో తన సొంత ఖర్చులతో వివాహ భోజనాలు ఏర్పాటు చేసి, సుమారు 400 మందికి ఉచితంగా అన్నదానం నిర్వహించినట్లు తెలిపారు.

గోవుల సంరక్షణతో పాటు ఉచిత వివాహ సేవలు అందించడం అభినందనీయమని, బనగానపల్లె నియోజకవర్గంతో పాటు నంద్యాల జిల్లా, ఇతర ప్రాంతాల ప్రజలు కూడా బుర్ర వెంకటేశ్వర్ల సేవలను ప్రశంసిస్తున్నారని స్థానికులు పేర్కొన్నారు.

# అహోబిలం టోల్‌గేట్ వద్ద 'దోపిడీ' ఆపండి.!

**-రసీదు ఒక ధర.. వసూలు మరో ధర.!**

**-స్థానికులను వదలని వైనంపై బీజేపీ ఆగ్రహం.**

**-చర్యలు తీసుకోకుంటే 'చలో అహోబిలం'..**

**-భక్తులను ఇబ్బంది పెడితే 'చలో అహోబిలం' తప్పదు.**

**-దేవస్థానం తీరుపై బీజేపీ జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు ఆగ్రహం.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 09:** ప్రముఖ పుణ్యక్షేత్రం అహోబిలంలో భక్తులపై జరుగుతున్న టోల్ చార్జీల బాదుడుపై నంద్యాల జిల్లా భారతీయ జనతా పార్టీ నిప్పులు చెరిగింది. క్షేత్రానికి వచ్చే భక్తుల నుంచి టోల్ గేట్ నిర్వాహకులు అక్రమంగా అదనపు వసూళ్లకు పాల్పడుతున్నారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు ధ్వజమెత్తారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. దేవస్థాన అధికారుల కళ్లముందే ఈ దోపిడీ జరుగుతున్నా పట్టించుకోకపోవడం దారుణమన్నారు.



**ముక్కుపిండి వసూళ్లు.. స్థానికులకూ తప్పని తిప్పలు**

అహోబిలం టోల్ గేట్ వద్ద నిర్వాహకుల ఆగడాలు మితిమీరిపోయాయని అభిరుచి మధు ఆరోపించారు.

"రూ. 100 రసీదు ఇచ్చి భక్తుల నుంచి రూ. 150 నుంచి రూ. 200 వరకు వసూలు చేస్తున్నారు. ఇది ముమ్మాటికీ భక్తులను దోచుకోవడమే" అని ఆయన మండిపడ్డారు.

పక్క ఊరి వారైనా సరే ముక్కు పిండి వసూలు చేస్తున్నారని, దీనివల్ల స్థానిక భక్తులు దైవ దర్శనానికి రావాలంటేనే భయపడే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.

**మంత్రి, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తాం**

టోల్ ఫీజును సామాన్యులకు అందుబాటులో ఉంచాలని, అక్రమ వసూళ్లను అరికట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈ పరిస్థితి పునరావృతమైతే ఊరుకునే ప్రసక్తి లేదని, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడితో పాటు దేవాదాయ శాఖ మంత్రి, ముఖ్యమంత్రి దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్తామని స్పష్టం చేశారు. భక్తుల ఇబ్బందులు తొలగకపోతే 'చలో అహోబిలం' కార్యక్రమం ద్వారా ప్రభుత్వానికి సెగ తగిలేలా పోరాటం చేస్తామని అభిరుచి మధు హెచ్చరించారు.

పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులకు భరోసా కల్పించాల్సింది పోయి, ఇబ్బందులకు గురిచేయడం సరికాదని ఆయన హితవు పలికారు.

# ఆల్మాస్‌పేటకు టిప్పు సర్కిల్‌గా పేరు

## ఆందోళనకు దిగిన హిందూ సంఘాలు

## ఇరువర్గాల దాడులతో ఉద్రిక్తం..పోలీసుల లాఠీ-ఛార్జ్

**కడప, మే 9ఆంధ్ర ప్రగతి:**

నగరంలోని ఆల్మాస్ పేట సర్కిల్ వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. సర్కిల్‌ను టిప్పు సుల్తాన్ సర్కిల్‌గా మార్చడంపై వివాదం చెలరేగింది. ఆల్మాస్ పేట సర్కిల్‌కు టిప్పు సుల్తాన్ పేరు పెట్టడాన్ని ఓ వర్గం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. హనుమాన్ సర్కిల్‌గా మార్చాలని పట్టుబడుతోంది. టిప్పు సుల్తాన్ పేరును కొనసాగించాలని మరో వర్గం ఆందోళనకు దిగింది. దీంతో సర్కిల్ వద్ద ఇరువర్గాలు ఆందోళనకు దిగాయి. ఇరువర్గాలకు చెందిన మద్దతుదారులు భారీగా అక్కడకు చేరుకున్నారు. సమాచారం అందిన వెంటనే పెద్ద సంఖ్యలో పోలీసు బలగాలు అక్కడకు చేరుకున్నాయి. రెచ్చిపోయిన ఇరువర్గాలు పరస్పరం రాళ్ల దాడులకు దిగాయి. ఈ దాడుల్లో తాలూకా సీఐ నరసింహారావు, మరో ఇద్దరు కానిస్టేబుళ్లు గాయపడ్డారు. దీంతో అక్కడ పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. వెంటనే పోలీసులు లాఠీచార్జి చేసి ఇరువర్గాలను చెదరగొట్టారు.




EDITOR.PRINTED,PUBLISHED AND OWENED BY CHINNA MATHANGI SREENIVASULU AND PRINTED AT:JRD PUBLICATIONS, # 11-107, ABBAS NAGAR, DISTRICT- KURNOOL,ANDHRA PRADESH- 518002 AND PUBLUSHED FROM #24-100B, HARIJANAWADA, NANDYAL, ANDHRA PRADESH- 518501 RNI : APTEL/2023/89112, PHONE NO: 81211 33006, EMAIL ID : SREENIVAS.CM77@GMAIL.COM

# భారత ప్రజాస్వామ్యంలో రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తున్న తమిళనాడు గవర్నర్.!

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా మే 09:**
భారత ప్రజాస్వామ్యంలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలలో అత్యధిక మెజార్టీ సాధించినప్పటికీ ప్రభుత్వ ఏర్పాటుకు గవర్నర్ జోసఫ్ విజయ్ ని ఆహ్వానించకపోవడం మనువాదాన్ని నిరూపించుకున్నాడు. భారత ప్రజాస్వామ్యంలో రాజ్యాంగాన్ని అపహస్యం చేస్తున్న తమిళనాడు గవర్నర్ ను రాష్ట్రపతి జోక్యం చేసుకొని ఆయనను తొలగించాలి. రాజ్యాంగం లోని అధికరణలను పాటించకుండా మెజార్టీ పార్టీ టీవీకేను ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించకపోవడమే రాజ్యాంగ విరుద్ధం. గతంలో మణిపూర్ లో కేవలం ఇద్దరి ఎమ్మెల్యేలతో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసిన బిజెపి పార్టీ గురించి ఈ తమిళనాడు గవర్నర్ కు తెలియదా? కర్ణాటక రాష్ట్రంలో సరైన బలం లేకుండానే యడ్యూరప్ప ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేదా? మహారాష్ట్రలో అర్ధరాత్రి 3 గంటలకు సమయంలో ఎమ్మెల్యేల మద్దతు లేకుండానే పడ్నవీస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేదా? మరి తమిళనాడు రాష్ట్రంలో 108 ఎమ్మెల్యేలు ఉన్నా ప్రభుత్వ ఏర్పాటు చేయలేకపోతున్న ప్రముఖ హీరో దేశవ్యాప్తంగా కోట్ల మంది అభిమానులు ఉన్న టీవీకే పార్టీ అధినేత జోసఫ్ విజయ్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేకపోతున్నాడు దీనికి ప్రధాన కారణం బిజెపి పార్టీ మనువాదుల కుట్ర అని చెప్పక తప్పదు.

**టీవీకే పార్టీ అధినేత జోసఫ్ విజయ్ కి ఏ కులం లేదు! ఆయనకు కులాలు, మతాలు లేని సమాజ నిర్మాణమే ఆయన లక్ష్యం!!**

తమిళనాడు రాష్ట్రానికి కాబోయే ముఖ్యమంత్రి జోసఫ్ విజయ్ ని ...నా కులపోడు అని కొందరు... నీ కులపోడు అని మరికొందరు చెప్పుకొని సంతోషపడే కంటే అతనిలో ఉన్న గొప్ప ఆదర్శ భావాలు చూడాలి, ఆయనలో గొప్ప లక్ష్యసాధన ఉంది కులాలు, మతాలు లేనటువంటి సమాజాన్ని నిర్మించాలని జోసెఫ్ విజయ్ కలలు కంటున్నాడు. అటువంటి గొప్ప ఆలోచన కలిగినటువంటి విజయ్ తండ్రి విజయ్ ని స్కూల్లో జాయిన్ చేసినప్పుడే కులం పేరు పెట్టకుండా తమిళ్లియన్ అనే ఒక కులం పేరు వచ్చే ప్లేస్ లో అది చేర్చి ఆ స్కూలు యాజమాన్యంతో గొడవకు దిగి సాధించుకున్నారు. ఈ విషయాన్ని పరిశీలించినట్లయితే మనకు అర్థం అవుతుంది., తన బాల్యం నుంచి కూడా తనని కులంతో సంబంధం లేకుండా పెంచాలని అనుకున్నా ఆ తండ్రి కోరిక మేరకు కుమారుడు కూడా అదే ఆలోచనలతోటి పెరిగినందుకు మొన్న జరిగినటువంటి ఎన్నికలలో గాని అంతకుముందు పార్టీ పెట్టినప్పటి నుంచి గాని అంతకుముందు ఎన్ని విపత్తులు జరిగినా తన స్వచ్ఛంద సంస్థ ద్వారా చేసినటువంటి సేవలు కానీ కుల ప్రస్తావన గాని మత ప్రస్తావన గాని తీసుకురాకుండా మానవులందరూ ఒక్కటే అనే ఒక నినాదం తోటి మనుషుల్ని మనుషుల్లాగా చూడాలి అనే ఒక మంచి ఆలోచనతోటి,ఉద్దేశంతోటి విజయ్ ముందుకు పోతా ఉంటే నా కులపోడు అంటూ నా కులపోడు అంటూ సంకలు గుద్దుకుంటున్నారు. ఆ సామాజిక మాధ్యమాలలో ప్రచారం చేయడం చాలా తప్పు,జోసెఫ్ విజయ్ గారిని కులం గురించి మనం ఈరోజు చెప్పుకోవటం సిగ్గుచేటు త్వరలో ఉన్నటువంటి ఈ లక్ష్యాలకు వ్యతిరేకంగా మనం మాట్లాడే మన పరువు మనం తీసుకోకూడదు తన అభిప్రాయాలకు వ్యతిరేకంగా మనం మాట్లాడకూడదు. ఈరోజు ఒక నిజాయితీగల నాయకుడు, క్షేత్రస్థాయిలో పేద ప్రజల సంపూర్ణ అభివృద్ధిని చూడాలనుకుంటున్న నాయకుడు. ఓప్రత్యామ్నాయ ఆలోచనలతోటి వస్తున్నటువంటి ఒక సినిమా హీరో ఈరోజు నిజంగా సమాజానికి సేవ చేయాలనే గొప్ప సంకల్పంతో ముందుకు వచ్చి తన బలాన్ని నిరూపించుకున్నటువంటి వ్యక్తి ప్రజలందరూ తనని ముఖ్యమంత్రిగా చూడాలని అతి తక్కువ సమయంలోనే పెద్ద పార్టీకి ఇచ్చినటువంటి మెజారిటీని ఇచ్చినటువంటి ప్రజల అభిప్రాయాన్ని మనం వ్యతిరేకించకుండా జోసెఫ్ విజయ్ అభిప్రాయాన్ని వాళ్ళ తండ్రిగారి అభిప్రాయాన్ని మనం వ్యతిరేకించకుండా వ్యతిరేకంగా మాట్లాడకూడదు అనేది ప్రజాభిప్రాయం ఈ ఆర్టికల్ ద్వారా ద్వారా నేను చెప్పదలుచుకుంటున్న అంటే విజయ్ కి కులము మతము రుద్దకండి అని నా తోటి మాదిగ మాల సోదరులకు చెప్తా ఉన్న ఇంకొకరు ఎవరో వచ్చి వేరే కులం ఏదో అని చెప్తున్నారు ఏదైనా ఉండనివ్వండి కులం పేరు చెప్పాల్సిన అవసరం లేదు తన స్టడీ రిజిస్టర్ లో కులం పేరు లేకుండా తమిళ్ అనే ఒక పేరుతో జీవితాన్ని కొనసాగించాడు, ఇప్పటికి తన సర్టిఫికెట్లలో కులం పేరు లేదు కాబట్టి దయచేసి సోదరులారా సోదరీమణులారా ఒక నాయకుడుగా జనం నుంచి వచ్చాడు ఏదో చేయాలన్న గొప్ప ఆలోచనతో ఉన్నాడు తనని కులం రంగు పూసి తనని ఇబ్బంది పెట్టకండి అని నేను మీ అందరితో నా మనసులో ఉన్న అభిప్రాయాన్ని ప్రేమతో తెలియజేస్తున్నాను.







**జోసఫ్ విజయ్ జన నాయకుడు.. తమిళనాడు సూపర్ స్టార్..**
**మనువాద రాజకీయ కుట్రలను అర్థం చేసుకోలేకపోయాడు.**

భారతదేశంలో అత్యధిక జనాదరణ కలిగిన జన నాయకుడు జోసఫ్ విజయ్ ..దళపతి విజయ్ వెండితెరపై ఎన్నో మ్యాజిక్కులు చేశాడు. మనువాద రాజకీయ కుట్రలను అర్థం చేసుకోలేకపోయాడు.
తమిళనాడు సూపర్ స్టార్ దళపతి విజయ్ వెండితెరపై ఎన్నో మ్యాజిక్లు చేశాడు. కానీ అసెంబ్లీ ఎన్నికల్లో బంపర్ మెజారిటీతో 108 ఎమ్మెల్యే స్థానాలు గెలుచుకున్నా కూడా మ్యాజిక్ ఫిగర్ సాధించలేకపోయాడు.
ఆనెంబర్ జోసెఫ్ విజయ్ గారిని ముప్పు తిప్పలు పెట్టింది. వాస్తవానికి మెజారిటీ ఉన్నా లేకపోయినా కూడా అతి పెద్ద పార్టీని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు గవర్నర్ సాంప్రదాయబద్ధంగా పిలుస్తారు.అదే ఆశతో జోసెఫ్ విజయ్ గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ను కలిశారు. కానీ ఆయన పూర్తి మెజారిటీ లేదు కదా ప్రభుత్వం ఏర్పాటు చేయాలంటే 118 మంది ఎమ్మెల్యేలు అవసరం మరి నీకు కాంగ్రెస్ తో కలిపి 112 మందే ఉన్నారు కదా అన్నారు. జోసెఫ్ విజయ్ ఇక్కడే దిమ్మ తిరిగి బొమ్మ కనబడింది. సినిమాల్లో ఎన్నో డైలాగులు చెప్పిన జోసెఫ్ విజయ్ కి గవర్నర్ చెప్పిన డైలాగులు మనువాద కుట్ర రాజకీయ సూత్రాలు మాత్రం చచ్చే వరకు గుర్తుంటాయి. ఎందుకంటే ముఖ్యమంత్రి పదవి చేతిలోనే ఉందనుకున్నాడు జోసెఫ్ విజయ్ అది లేదనే విషయం మొదటిసారి తెలిసింది.
మరోవైపు వామ పక్ష పార్టీలు నిజాయితీగా ఉంటాయని మరోసారి రుజువైంది. ఎన్నికలకు ముందు డిఎంకే తో పొత్తు పెట్టుకుంటున్నాం. తాము డిఎంకే తోనే ఉంటాం తాము ఒకవేళ మద్దతు ఇవ్వాలన్నా కూడా డిఎంకే ను సంప్రదిస్తామని చెప్పాయి. ఇదివరకే వామపక్ష పార్టీలు కూడా దోబూచలాడింది. కాంగ్రెస్ జాతీయ పార్టీ కాబట్టి రాజకీయాలు బాగా తెలుసు కాబట్టి డిఎంకే ను సంప్రదించకుండానే డైరెక్ట్ గా రాహుల్ గాంధీ ఫోన్ చేశారు. మీ పార్టీకి గెలిచిన ఐదుగురు ఎమ్మెల్యేల మద్దతు ఇస్తామని ప్రకటించారు. అందుకు జోసఫ్ విజయ్ కూడా ఖుషి అయ్యారు.
రాహుల్ గాంధీ ప్రధాన ఉద్దేశం ఏంటంటే బీజేపీ కి ఆ అవకాశం ఇవ్వకూడదని జోసెఫ్ విజయ్ పాపులారిటీని ఉపయోగించుకొని ఆపార్టీ ఎక్కడ బలపడుతుందో అనేది రాహుల్ గాంధీ భయం. ఎట్టి పరిస్థితుల్లో బిజెపీ కి ఛాన్స్ ఇవ్వకూడదని డిఎంకే అధినేత స్టాలిన్ ను కూడా పక్కన పెట్టి రాహుల్ గాంధీ నిర్ణయం తీసుకున్నారు. అయితే రాజకీయాలు ఎంత చండాలంగా ఉంటాయి అనేది జోసెఫ్ విజయ్ దలపతికి ఇప్పుడే తెలిసింది. నిప్పు ఉప్పులా గా ఉండే అన్నా డిఎంకే, డిఎంకేలు కూడా టీవీకే పార్టీ అధినేతను జోసఫ్ విజయ్ ని ముఖ్యమంత్రిగా కాకుండా కలిసిపోయేందుకు సిద్ధమయ్యాయి. ఎందుకంటే అన్నా డిఎంకే లో కొంతమంది ఎమ్మెల్యేలు ఏకంగా జోసెఫ్ విజయ్ కి మద్దతు ఇద్దామని ప్రతిపాదించారు. మీరు గాని ఒప్పుకోకుంటే తామైనా మద్దతు ఇస్తాం. మీరు ఇబ్బంది పెట్టొద్దని కూడా అన్నా డిఎంకే చీఫ్ పళ్ళనిస్వామికి తెలియజేశారు.
దీంతో జోసెఫ్ విజయ్ కోసం అన్నా డిఎంకే చీలిపోతుంది అనే వార్తలు వచ్చాయి. అయితే తమ పార్టీలను చీల్చుకునే బదులు అన్నా డిఎంకే, డిఎంకే కలిస్తే ఎలా ఉంటుందన్న చర్చలు కూడా మొదలయ్యాయి. పలని స్వామిని ముఖ్యమంత్రిగా నిలబెట్టేందుకు కూడా డిఎంకే ఒప్పుకుంది. కీలకమైన శాఖలు ఉపముఖ్యమంత్రి పదవి ఇస్తే చాలని కూడా డిఎంకే అధినేత స్టాలిన్ చెప్పారట. కానీ బిజెపీ రంగంలోకి దిగింది. ఎట్టి పరిస్థితుల్లో కూడా జోసెఫ్ విజయ్ కి మద్దతు ఇవ్వద్దని పల్లనిస్వామిని బిజెపి ఆదేశించింది. వాస్తవానికి బిజెపీకి తమిళనాడులో ఉన్నదే ఒక్క సీటు కానీ పళ్ళని స్వామి బిజెపీ చేతిలో కీలు బొమ్మ అనే విమర్శలు దేశమంతా వినిపిస్తున్నాయి. అన్నా డిఎంకే ద్వారా పార్టీని బలోపేతం చేసుకునేందుకు ఏకంగా తమ భవిష్యత్తు నాయకుడని పేరు తెచ్చుకున్న అన్నామలయని కూడా పలనీస్వామి డిమాండ్ మేరకు పక్కన పెట్టింది బిజెపీ అధిష్టానం.ఇప్పుడు జోసెఫ్ విజయ్ కి మద్దతు ఇవ్వద్దని తేల్చి చెప్పడంతో పలని స్వామి వెంటనే తన పార్టీ ఎమ్మెల్యేలను రిసార్ట్ కు తరలించి వారి ఫోన్లను కూడా లాక్కున్నారు. మరవైపు స్టాలిన్ భయపడ్డాడు. అదేవిధంగా తమిళనాడు రాష్ట్రంలో అతి నీచంగా, చండాలంగా చాలా ఏళ్ల నుంచి బీకరంగా కొట్టుకున్న రెండు ద్రవిడ పార్టీలు కలిసిపోతే జనం చీకొడతారేమోనని భయపడిపోయారు. ఎందుకంటే కరుణానిధి జయలలిత ఒకరిపై ఒకరు కేసులు పెట్టుకొని వేధించుకొని మరి పార్టీలను నడిపారు. ఈ రెండు పార్టీలు కలిస్తే స్వర్గంలో ఉన్న కరుణానిధి, జయలలిత ఆత్మలు కూడా ఘోషిస్తాయి. పైగా వచ్చే ఎన్నికల్లో ప్రజలను ఒప్పించేందుకు వాయిస్ ఉండదనుకున్నారు. పైగా జోసఫ్ విజయ్ పాపులారిటీ ఎక్కువ రాజకీయ అనుభవం లేకపోవడంతో అందరూ కలిసి తొక్కేసారు అనే సానుభూతి జనంలోకి వెళ్తుందని స్టాలిన్ భయపడ్డారు. అందుకే వెనక్కి తగ్గారు.ఇక గవర్నర్ అర్లేకర్ మాత్రం నిబంధనలకు విరుద్ధంగా రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ జోసెఫ్ విజయ్ ని ముందే బలం నిరూపించుకోవాలన్నారు. దీనిపై కపిల్ సిబాల్ లాంటి సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాదులు కూడా తప్పుపట్టారు. రాజ్యాంగంలో స్పష్టంగా ఉంది. అతి పెద్ద పార్టీని ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు ఆహ్వానించాలి. మెజారిటీ అసెంబ్లీలో నిరూపించుకుంటారు.
రాజభవన్ లో కాదు ఇది రాజ్యాంగ విరుద్ధం. గవర్నర్ల వ్యవస్థను రాజకీయ స్వలాభం కోసం బిజెపీ దుర్వినియోగ పరుస్తుందని తీవ్ర విమర్శలు వచ్చాయి. అయితే ఇక్కడే మరో కోణం కూడా ఉందనే కామెంట్స్ ఉన్నాయి. విజయ్ రెండు సార్లు గవర్నర్ ను కలిసినా కూడా మెజారిటీ ఎక్కడ అని గవర్నర్ అడిగారు, జోసెఫ్ విజయ్ ని ముఖ్యమంత్రిని చేసేందుకు బిజెపీ కి ఇష్టం లేదు. నిజంగా జోసెఫ్ విజయ్ ముఖ్యమంత్రి కావాలనుకుంటే కేంద్ర హోం మంత్రి అమిత్ షాను సంప్రదిస్తే నిమిషాల్లో అయిపోతుంది. కానీ బిజెపీ కి అనుబంధంగా పని చేయాల్సి ఉంటుంది. అది జోసెఫ్ విజయ్ చేయగలిగితే ఈ పాటికి ముఖ్యమంత్రి అయ్యేవాడని తమిళనాడులోని కొందరు జర్నలిస్టులు కామెంట్ చేశారు. అంటే బిజెపీ కాళ్ళ దగ్గర సాగిలపడాలన్నమాట. కానీ జోసెఫ్ విజయ్ మాత్రం అందుకు ససేమేరా అన్నారు. ఒకవేళ గవర్నర్ ఆహ్వానించకపోతే సుప్రీం కోర్టు మెట్లక్కాలనుకున్నారు. ఇటు డిఎంకే, అన్నా డిఎంకే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే మొత్తం 108 మందితో రాజీనామా చేయించి మళ్ళీ ఎన్నికలకు వెళ్తానని విజయ్ మీడియాకు లీకులు ఇచ్చాడు. ఇలా చేయడం వలన జోసెఫ్ విజయ్ కి నష్టమే కానీ స్టాలిన్ మాత్రం భయపడిపోయాడు. ఎందుకంటే తాత్కాలికమైన పదవి కోసం పార్టీ భవిష్యత్తు నాశనం అవుతుంది అనుకున్నాడు. తన తర్వాత తన వారసుడు ఉదయనిధి స్టాలిన్ కు పార్టీని అప్పగించాలని ప్రణాళికలు వేశారు ఆయన. ఈసారి ఓడిపోవడంతో ఆ ప్లాన్ కు బ్రేక్ పడింది. ఇప్పుడు రాజకీయ సమాధి చేసుకునే నిర్ణయం తీసుకోవద్దు అనుకున్నారు. పైగా సిపిఐ, సిపిఎం ,విసికే పార్టీలను కూడా జోసెఫ్ విజయ్ కి దగ్గర కానివ్వకుండా తెరచాటున రాజకీయాలు స్టాలిన్ చేస్తున్నారనే విమర్శలు రావడంతో కాస్త పెద్దమనిషిలాగా వ్యవహరించారు. అయితే స్టాలిన్. ఆయా పార్టీలకు మీ పార్టీ అధిష్టానం మేరకే నిర్ణయం తీసుకోండని స్టాలిన్ చెప్పారు. దీంతో ఎలాంటి షరతులు లేకుండా సిపిఐ, సిపిఎం, విజయ్ పార్టీ టీవీకే కు మద్దతు ఇచ్చినట్లు ప్రకటించాయి. ఇటు వీసీకే పార్టీ మాత్రం కొన్ని షరతులు విధించింది. జోసెఫ్ విజయ్ తిరుచురాపల్లి ఈస్ట్ ను ఖాళీ చేసి తమకు ఇవ్వాలి. తమ పార్టీ అధినేత అయిన తొల్లు తిరుమలవనకు కేటాయించాలి ఎమ్మెల్యే గా గెలిస్తే క్యాబినెట్ లో చోటు కల్పించాలని డిమాండ్ చేసింది. అందుకు ఒప్పుకున్నాడు జోసెఫ్ విజయ్ మరి తప్పలేదు. అంటే ఖచ్చితంగా ప్రభుత్వ ఏర్పాటుకి కావలసిన 118 ఎమ్మెల్యేల మద్దతు దొరికింది అంటే ఇక ముఖ్యమంత్రి అయినట్టే అయితే ఇక్కడ గవర్నర్ అర్లేకర్ తప్పేమీ లేదనే కొత్త వాదన కూడా బయటక వచ్చింది. జోసెఫ్ విజయ్ రాజకీయ అనుభవం లేక తప్పు చేశాడని లోక్భవన్ నుంచి మీడియాకు వివరణలు వచ్చాయనే వార్త తమిళనాడులో వినిపిస్తుంది.
ఎందుకంటే గవర్నర్ తీరుపై జనం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంకా గవర్నర్ల వ్యవస్థతో దక్షిణాదిని ఎందుకు ఇబ్బంది పెడతారని నెటిజన్లు కూడా బీజెపీ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మెజారిటీకి ఆమడ దూరంలో ఉన్న తమ అనుకూల పార్టీలను గవర్నర్లు ఆహ్వానిస్తారు. కానీ జోసెఫ్ విజయ్ ని ఎందుకు ఆహ్వానించరని కమలహాసన్ నుంచి ప్రకాష్ రాజు వరకు విమర్శించారు. ఇటు మీడియాలో కూడా ప్రముఖంగా సుప్రీం కోర్టు తీర్పులు రాజ్యాంగ నిబంధనలపై తమిళనాడు ప్రింట్ మీడియాలో పుంకాను పుంఖాలు గా వచ్చాయి
అయితే అక్కడే ఉంది అసలు కిటుకు ఇక్కడ అసలైన తప్పు విజయదే అనేది వినిపిస్తున్న మాట, రాజకీయ అనుభవం లేక ఎవరో సీనియర్లు ఆయన పక్కన లేకపోవడంతో పప్పులో కాలేసాడట
. వాస్తవానికి కేవస్ ఎంగోటియన్ ఈ విషయంపై ఆయనకు చెబుతూనే ఉన్నారు. కానీ వినలేదు. ఉత్సాహంతో గవర్నర్ దగ్గరకు పరిగెత్తాడు విజయ్. అదే సమయంలో తన పార్టీ తరపున గెలిచిన 108 మంది ఎమ్మెల్యేల సంతకాలతో పాటు కాంగ్రెస్ పార్టీకి చెందిన ఐదు మంది ఎమ్మెల్యేల సంతకాలతో ఉన్న పేపర్లను గవర్నర్ కు సమర్పించారు. వాటిని చూసిన గవర్నర్ అర్లేకర్ ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించలేదు. మీకు మొత్తం మెజారిటీ లేదు కదా అన్నారు. ఎందుకంటే తాను సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నానని గవర్నర్ కు చెప్పినట్టయింది. కానీ ఇక్కడ చూస్తే పూర్తి మెజారిటీ లేదు. వాస్తవానికి జోసెఫ్ విజయ్ చేయాల్సింది. కేవలం అతి పెద్ద పార్టీగా మేము గెలిచామని టీవీకే ఎమ్మెల్యేలతో సంతకాలతో ఉన్న పేపర్లు ఇస్తే సరిపోయేది. తమను ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని కోరితే గవర్నర్ వెంటనే ఆమోదించేవారు. అలా కాకుండా సంకీర్ణ ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించమని కోరినట్లుగా లేఖలు ఇవ్వడంతో గవర్నర్ బ్రేక్ వేశారు. నిజంగా గవర్నర్ కాస్త చొరవ తీసుకొని జోసెఫ్ విజయ్ కి అప్పుడే చెప్పి ఉంటే సరిపోయేది. ఇలా ఇవ్వకూడదు కాంగ్రెస్ మద్దతు ఉన్న పేపర్లూ నాకు అవసరం లేదు. మీరు మెజారిటీ అసెంబ్లీలో, నిరూపించుకోండని చెబితే సరిపోయేది. కానీ ఎందుకు చెబుతాడు ఇక్కడ బిజెపీ మార్క్ పాలిటిక్స్ చూపించారనేది విమర్శ. అందుకే రెండోసారి కూడా మళ్ళీ అదే కాంగ్రెస్ మద్దతున్న పేపర్లతో వెళ్ళాడు జోసెఫ్ విజయ్ గవర్నర్ పూర్తి మెజారిటీతో వస్తేనే ఆహ్వానిస్తానని చెప్పారు. దీంతో విజయ్ గిలగిల కొట్టేసుకున్నాడు. అదే సింపుల్ గా అతి పెద్ద పార్టీగా గెలిచామని కేవలం తన పార్టీ ఎమ్మెల్యేల సంతకాలతో ఉన్న లిస్ట్ ఇస్తే సరిపోయేదని బీజెపీ వర్గాల మాట ఏదైతేనేమి పూర్తి మెజారిటీ సాధించారు జోసెఫ్ విజయ్, స్టాలిన్ హుందాగా వ్యవహరించారు. రాజ్యాంగ సంక్షోభం తన వల్ల రాకూడదని సైడ్ అయ్యారు. దీంతో సిపిఎం, సిపిఐ, విసికి జోసెఫ్ విజయ్ కు మద్దతు తెలిపాయి.ఇక విజిల్ మోతతో ముఖ్యమంత్రి కావడమే తరువాయి 118 మ్యాజిక్ ఫిగర్ రావడంతో జోసెఫ్ విజయ్ ఫ్యాన్స్ తమిళనాడులో ఇప్పుడు రచ్చ చేస్తున్నారు. మరి తమిళనాడు కొత్త ముఖ్యమంత్రి గారికి శు భాకాంక్షలు తెలియజేస్తూ ఆయన పరిపాలన సజావుగా కొనసాగి ప్రజా ప్రభుత్వంగా పేరు ప్రఖ్యాతులు సంపాదించుకొని టీవీకే పార్టీ శాశ్వతంగా తమిళనాడులో రాజకీయాలు కొనసాగిస్తుందని కోరుకుందాం



**డా.జి.బాలస్వామి**
**న్యాయవాది మరియు ఫ్రీలాన్స్ జర్నలిస్టు**